# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

గురువారం 9 మే 2024 | పేజీలు : 15


# 11న తాండూరుకు ప్రియాంక గాంధీ రాక

**- లక్ష మందితో జనజాతర సభ - చేవెళ్ల పార్లమెంట్ కో ఇంచార్జీ, పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్**



పరిగి మేజర్ న్యూస్ (మే 08)ః ఈనెల 11న తాండూరులో జరిగే జన జాతర సభకు ఏ ఐ సిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ హాజరుకానున్నట్లు చేవెళ్ల పార్లమెంట్ కో ఇన్చార్జి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ డి రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం పరిగి లోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కడప జిల్లాలో తాండూరులో లక్ష మందితో జన జాతర సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ జన జాతర సభకు చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల ప్రజలను సుమారు లక్ష మందితో సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సభలో ప్రియాంక గాంధీ తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు హాజరుకానునట్లు తెలిపారు. 11వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు జరిగే ఈ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## శంషాబాద్‌లో ఆరుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు

# కాంగ్రెస్‌లో చేరిక





శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 08) : శంషాబాద్ బీఆర్ఎస్ పార్టీకి భారీ జట్కా తగిలింది ఏకంగా ఆరుగురు మున్సిపల్ కౌన్సిలర్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ ఎస్సీసేల్ ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్, శంషాబాద్ మున్సిపల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ యాదవ్, శేకర్ యాదవ్‌ల ఆద్వర్యంలో అమ్రుతాసుధాకర్ రెడ్డి, శ్రవంతిశ్రీకాంత్‌రెడ్డి, బండి భాగ్యలక్ష్మీశ్రీకాంత్ యాదవ్, భద్రునాయక్, శ్రీకాంత్ యాదవ్, మస్రత్‌జాతాజ్‌బాబా తదితర కూన్సిలర్లు వారి అనుచర గణంతో ముఖ్యమంత్రి సమక్షలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వారికి శాలువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా కౌన్సిలర్లు మాట్లాడుతు... తెలంగాణలో ముఖ్మంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో ఆరు గ్యారంటీలు ప్రజాశేయస్కరంగా అమలౌతున్న నేపధ్యంలో రాష్ట్రం అభివృద్ధి పరుగులు పెడుతుంది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి తిరుగలేని ప్రజామద్దత్తు వుంటుందనీ... తెలంగాణ అభివృద్ధిలో మావంతు పాలుపంచుకోవడాని, మావార్డులు-శంషాబాద్ మున్సిపాలిటీకి అధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేసుకుందామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనా విధానం నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు

# రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి



**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే08)ః పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి సి. నారాయణరెడ్డి కోరారు. బుధవారం ఆయన వికారాబాద్ మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలోని ఈవీఎంల గిడ్డంగిలో గల వివి ప్యాట్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నియోజకవర్గాల వారీగా కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....వివిధ నియోజకవర్గాల అవసరాల నిమిత్తం వికారాబాద్ కు 12 బి.యులు, 14 సి.యులు, 6 వివి ప్యాట్ లు కేటాయించగా, పరిగి నియోజకవర్గానికి 13 బి.యులు, 20 సి.యులు, 14 వివి ప్యాట్ లు, తాండూరు కు 12 బి.యులు, 19 సి.యులు, 8 వివి ప్యాట్ లు కేటాయించడం ఆయన తెలిపారు. అదేవిధంగా కొడంగల్ నియోజకవర్గానికి 07 బి.యులు, 11 సి.యులు, 3 వివి ప్యాట్ ల చొప్పున కేటాయించి ఆయా నియోజకవర్గాలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ వివి ప్యాట్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ల కేటాయింపు కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఈవీఎంల నోడల్ అధికారి సుగుణ భాయ్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ నరసింహారెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బైక్ ర్యాలీలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి






బాలాపూర్ మేజర్ న్యూస్(మే 08):చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ లోని లెనిన్ నగర్ చౌరస్తా నుండి ప్రశాంతి హిల్స్ నంది హిల్స్ వరకు జరిగిన బైక్ ర్యాలీలో మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి తో పాటు చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు బైక్ ర్యాలీలో పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేసి నా ప్రజా ప్రతినిధులకు కార్యకర్తలకు నాయకులకు తీగల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నందిహిల్స్ చౌరస్తాలో జరిగిన కార్నర్ మీటింగ్లో తీగల కృష్ణారెడ్డి గడ్డం రంజిత్ రెడ్డి లు మాట్లాడుతూ... మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో గతంలో ఎంపీగా నేను తీగల కృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. అయినా కొత్త కాలనీలు రావడం పెద్ద ఎత్తున ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ లో జనాభా కూడా విపరీతంగా పెరగడం వల్ల రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఇంకా కొన్ని అభివృద్ధి పనులు చేయవలసిన అవసరం ఉంది అని పార్లమెంటు ఎన్నికల కోడ్ ముయ్యగానే తప్పకుండా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రత్యేక నిధులు తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని గడ్డం రంజిత్ రెడ్డి హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ దిశగా గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలని తీగల కృష్ణారెడ్డి కోరారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని 10వ డివిజన్ కార్పొరేటర్ ముద్ద పవన్ కుమార్, కార్పొరేషన్ అధ్యక్షుడు సామిడి గోపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి,సిద్దాల దశరథ, పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కలిసి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మల్కాజిగిరి అభివృద్ధి బిఎస్‌పితోనే సాధ్యం

**ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి : బిఎస్‌పి అభ్యర్థి శీలం అనితా రెడ్డి**



మేడ్చల్ ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 08)ః మల్కాజిగిరి పార ్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి బి.ఎస్.పి తోనే సాధ్య మని ఆ పార్టీ మల్కాజిగిరి అభ్యర్థి శీలం అనితా రెడ్డి అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం సమస్యలను అర్థం చేసు కోవడమే కాకుండా, ప్రతి వర్గాన్ని ఉద్ధరించే సమ్మిళిత విధానాల కోసం పోరాడే నాయకులను ఎన్నుకోవడం చాలా కీలకమన్నారు. బుధవారం ఆమె ఈ మేరకు పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేస్తూ, బహుజన సమాజ్ పార్టీ (బి.ఎస్.పి ) మల్కాజిగిరి ప్రగతికి, సామాజిక న్యాయం, సమానత్వానికి నిలబడుతుందన్నారు. ఉన్నత విద్య, అపార అనుభవం, ప్రాపంచిక దృక్పథం, అడ్వకేట్ గా పొందిన అనుభవంతో స్థానిక సమస్యలతో సమర్థవంతంగా మల్కాజిగిరి నియోజక వర్గం సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. పూలే ?అంబేద్కర్ ఆశయాలను పునికిపుచ్చుకొని సామాజిక న్యాయం, సమతా సమాజ నిర్మాణం కోసం బి.ఎస్.పి దీర్ఘకాల నిబద్ధతను కలిగి ఉండి, రాజ్యాంగ పరిరక్షణ, రాజ్యాంగ నిర్మాతల స్ఫూర్తిలో రాజ్యాంగ అమలు కోసం దృఢ నిశ్చయంతో ఉందన్నారు. మిగతా 2లో

# దేశప్రజలంతా మోది పాలననే కోరుకుంటున్నారు

**- గతంలో ఏ పాలకులు చేపట్టని సాహసోపేత నిర్ణయాలతో ప్రపంచదేశాలకు ఆదర్శంగా బిజెపి ప్రభుత్వం**

**- పేదల అభ్యున్నతికి వందలాది సంక్షేమ పథకాలతో మోది ప్రభుత్వ శ్రీకారం : బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 08) : దేశంలో గడిచిన పదేండ్ల ప్రధాని నరేంద్రమోది నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వ పాలనకు అన్నివర్గాల ప్రజలు బ్రహ్మరథం పట్టి మరోమారు మోది పాలననే కోరుకుంటున్నారని భారతీయజనతాపార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్ అన్నారు. గతంలో ఏ పాలకులు చేపట్టని ట్రిబుల్ తలాక్, 370 ఆర్టికల్, భవ్య రామమందిర నిర్మాణం వంటి సాహసోపేత నిర్ణయాలతో పాటు ఉగ్రవాదాన్ని నిర్మూలించి దేశప్రజలకు రక్షణ కల్పించడంలో నరేంద్రమోది పాలన ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం సుద్ధపల్లి, అన్నెబోయిన్‌పల్లి, ఆర్కపల్లి, ఉమ్మడి ఆర్కపల్లి గ్రామపంచాయతి పరిధిలోని తాండాలతో పాటు మాడ్గుల, అవురుపల్లి, నల్లవారిపల్లి గ్రామాలలో బుధవారం బిజెపి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్‌కు మద్ధతుగా ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి మండలాధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యయాదవ్, ఆయా గ్రామాల పార్టీ ఇంచార్జ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్, జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్‌గౌడ్‌లు హాజరై కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరంచారు. ఈనెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో ప్రజలంతా బిజెపి అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు మద్ధతుగా కమలం పువ్వు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించి కేంద్రంలో మరోమారు నరేంద్రమోది ప్రభుత్వ ఏర్పాటుకు తోడ్పాటునివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మట్ట వెంకటేష్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రఘుపతిగౌడ్, ఆయా గ్రామాల బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

## సీపీఎం సహకారంతోనే యూపీఏ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామి పథకానికి శ్రీకారం చుట్టింది : ఏర్పుల నర్సింహా

అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (మే 06) : సీపిఎం ప్రోత్బలంతో అప్పటి యూపీయే ప్రభుత్వం పేదలకు 100 రోజుల పని కల్పించేందుకు ఉపాధి హామి పథకాన్ని శ్రీకారం చుట్టిందని సీపీఎం అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి ఏర్పుల నర్సింహా అన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధి లష్కర్‌గూడ గ్రామంలో సిపిఎం నాయకులు ఉపాధి హామి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ కేంద్రంలో సీపీఎం సహకారంతో అధికారంలోకి వచ్చిన అప్పటి యూపీఏ ప్రభుత్వం పేదలందరికి సంవత్సరంలో కనీసం 100 రోజుల పని కల్పించాలనే ఉద్దేశ్యంతో జాతీయ ఉపాధి హామి పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని తీసివేసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. గతంలో ఎండకు పనిచేసేవారు సేదతీరేందుకు పని చేసే ప్రాంతంలో టెంటు, చంటి పిల్లల్ని పట్టుకోవడానికి మనుషులను ఏర్పాటు చేయటం, గడ్డపార మొనపెట్టుకోవడానికి రూ.60 ఇచ్చేవారన్నారు. అంతేకాకుండా వేసివిలో ప్రతి గ్రూపుకు అదనంగా రూ.30 మేటికి రూ.2 చొప్పున ఇచ్చేవారన్నారు. పని చేస్తున్నప్పుడు కూలీలు గాయాలపాలైతే అందుబాటులో మెడికల్‌కిట్టు, వైద్యానికి డబ్బులు అందజేసేవారన్నారు. ప్రస్తుతం ఉపాధి కూలీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా బీజేపీ ప్రభుత్వం కూలీలకు మొండి చెయ్యి చూపిస్తుందని మండిపడ్డారు. కమ్యూనిస్టుల



సహకారంతో యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ పతకాన్ని తొలగించాలనే కుట్ర చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో కూలీలు తమ ఓటుతో చరమ గీతం పాడాలన్నారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ఉపాధి కూలీలతో పాటు సామాన్య ప్రజలు సైతం ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో సిపిఎం ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మహమ్మద్ జాంగీర్‌ను గెలిపించాలని ఆయన కూలీలను కోరారు. చట్టసభల్లో ప్రజా సమస్యల పైన కార్మికుల పట్ల గొంతెత్తి మాట్లాడే కమ్యూనిస్టులను గెలిపించాలని ఆయన కూలీలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుండె శివకుమార్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం : ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి, ముంగి జైపాల్‌రెడ్డిలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 08) : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు గెలిపించడం ఖాయమని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై గండిపేట్ మండల కీలక నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లోనూ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు పునరావృతమవుతాయన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలకు డిపాజిట్లు కూడా రావడం కష్టమన్నారు. గెలుపు కోసం ఇప్పుడు బీఆర్‌ఎస్, బీజేపీలు కొత్త డ్రామాలకు తెర లేపాయన్నారు. బీఆర్‌ఎస్ చెప్పే కహానీలు ప్రజలు ఇప్పుడు నమ్మే పరిస్థితే లేదని వ్యాఖ్యానించారు. చేవెళ్ల పార్లమెంట్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ ఎడ్యుకేషన్ కార్పోరేషన్ చైర్మెన్ మహమ్మద్ ఫహిమోద్దీన్ ఖురేషీ, తెలంగాణ డైరీ డెవలెప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఓం ప్రకాష్‌రెడ్డి, సాయిరెడ్డి, కౌన్సిలర్లు శివారెడ్డి, విజయబాబు, దుర్గేష్ యాదవ్, అమరేందర్‌రెడ్డి, నరేష్, మైలారం శ్రీనివాస్, ప్రవళిక కిరణ్, కాంగ్రెస్ పార్టీ గండిపేట్ మండల అధ్యక్షుడు క్యాతం అశోక్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి కోలుకోవాలని కాంగ్రెస్ నేతల ప్రార్థనలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 08): తలకొండపల్లి మండలం వెల్‌జాల్ శివారులో ఈనెల 6న జరిగిన రోడ్డు ప్రమాదంలో తృటిలో ప్రాణాపాయం నుండి బయటపడి హైద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ బుధవారం మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి లూర్ధుమాత చర్చిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ ఇందిరాశోభన్, మండల కో-ఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, కాంగ్రెస్ ఎస్సిసెల్ మండలాధ్యక్షులు, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డిలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్ధతుగా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా మాడ్గుల మండలంలోని పార్టీ శ్రేణులంతా అంకితభావంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి గతంలో కన్నా అధికమెజార్టీని సాధించనున్నట్లు, అందులో కాంగ్రెస్‌కు కంచుకోటగా పేరుగాంచిన మాడ్గుల మండల ఓటర్లు మూకుమ్మడిగా తమకు మద్ధతివ్వనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక(మిద్దె) రాములు, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు జడ్డు చిన్నపురెడ్డి, కాంగ్రెస్ నాయకులు పల్లె జంగయ్యగౌడ్, నాగయ్య, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు మారపల్లి శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రమోడి పాలనలో సామాజిక న్యాయం

★కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి

★బీజేపీలో చేరిన బీఆర్‌ఎస్ ఎంపీటీసీ, నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 08):కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పాలనలో సామాజిక న్యాయం సాధ్యమవుతుందని కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డి అన్నారు. కందుకూరు మండలం లేమూర్ ఎంపీటీసీ మంచాల యాదయ్య, అగర్‌మియాగూడ మాజీ ఉపసర్పంచ్ ఎండి ఆదీబ్, లేమూర్ బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సురసాని సురేందర్‌రెడ్డి, సురసాని నర్సింహరెడ్డి, సురసాని నారాయణరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి,తీగల జగదీశ్వర్‌రెడ్డి, పున్న బిక్షపతి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కిషన్‌రెడ్డి కాషాయ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... కేంద్రంలోని నరేంద్ర మోడి పాలనలో దేశం విశ్వప్రఖ్యాతగా నిలిచిందని అన్నారు. అవినీతిలేన పాలను అందిస్తూ వికసిత్ భారత్‌గా పయనిస్తుందని అన్నారు. మూడో సారి ప్రధానమంత్రి కావాలంటే తెలంగాణలో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్తలు అంకిత భావంతో పని చే యాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండ అంజనేయులు, ఎస్.యాదగిరిరెడ్డి,ఎడ్ల నారాయణ, డిల్లీ బాలకృష్ణ, నిమ్మరాజుల శ్రీకాంత్, సురసాని సురేందర్‌రెడ్డి, జక్కుల రాజు, డప్పు రాఘవేంద్ర, తలసాని ఆకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రామచంద్రయ్య వైద్య ఖర్చులకు జడ్పీటీసి ఉప్పల వెంకటేష్ 50వేలు ఆర్థిక సాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 08) : మండల కేంద్రానికి చెందిన కటిక రామచంద్రయ్య గత కొన్ని రోజులుగా బ్రెయిన్‌కు సంభందించిన వ్యాధితో బాద పడుతూ హైద రాబాద్‌లోని ఓవైసి ఆసుపత్రిలో బ్రెయిన్ చికిత్స పొందుతున్నారు. రామచంద్రయ్య ఆరోగ్య పరిస్థితి తెలుసుకొన్న మిషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్, స్థానిక జడ్పీటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్, ఉప్పల వెంకటేష్ స్పందిస్తు తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో రామచంద్రయ్య కుటుంబ సభ్యులకు 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేవారు. ప్రజల కష్టాలు తన కష్టాలుగా భావించి ఆపద అన్నవారికి అండగా నిలబడి చేయూత అందిస్తున్న తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్‌కు బాదిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేవారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ నియోజక వర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తాను వెన్నంటి ఉండి వారి సమస్యల పరిస్కారాని ఎళ్ళవేలల కృషి చేస్తానని, తన ట్రస్టు ద్వార పేద ప్రజలకు, నిరుపేద విధ్యార్థులకు ఆర్థిక సేవలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలగమళ్ళ వంశీ, కేతావత్ సాయి కుమార్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి అభివృద్ధి బిఎస్‌పితోనే సాధ్యం

***మొదటిపేజీ తరువాయి...*** మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజక వర్గం విభిన్న సంస్కృతులు, సాంప్రదాయాలలో కూడిన వైవిధ్యమైన నియోజకవర్గమని, బి.ఎస్.పి ప్రతినిధిగా దళితులు, ఆదివాసీలు, వో.బి.సీ లు, మైనారిటీలు, ఇతర అణగారిన వర్గాల సాధికారతకు ప్రాధాన్యతని ఇస్తుందన్నారు. వారికి సమాన అవకాశాలు, వనరులు అందేలా కృషి చేస్తానన్నారు. అణచివేయబడిన అన్ని వర్గాల ప్రజలకు సేవ చేయడంలో, హక్కుల సాధనకు పోరాటం చేయడానికి అంకితభావంతో పార్లమెంటులో గళం వినిపి స్థానన్నారు. మల్కాజిగిరి యువతకు సామాజిక నేపథ్యంతో సంబంధం లేకుండా నాణ్యమైన విద్య సౌకర్యాలను అందించటానికి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడానికి, ఉపాధి అవకాశాలను కల్పించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తాననీ అనితా రెడ్డి హామీ ఇచ్చారు.తాము అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తీసేస్తాం అని ఒక వర్గం, లేదు ఇంకా పెంచుతాం అని ఇంకో వర్గం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయనీ, బి.ఎస్.పి మాత్రం సైద్దాంతిక పోరాటం చేస్తుందన్నారు. ఎవరి జనాభా ఎంతో వారికి అంత భాగస్వామ్యం కావాలని కోరుతుందన్నారు. దేశ ప్రకృతి వనరులన్ని పెట్టుబడిదారులకు అప్పనంగా ఇచ్చేస్తే పేదవాడి పరిస్థితి ఏంటనీ ఆమె ప్రశ్నించారు. అందుకే పేదలకు ప్రైవేట్ సెక్టార్ లో సైతం రిజర్వేషన్ ఉండాలన్న గళాన్ని పార్లమెంట్ లో వినిపిస్తానన్నారు. మే 13 న జరిగే ఎన్నికల్లో దేవుడి పేరుమీద రాజకీయం చేసేవారికి, పేదరికాన్ని శాశ్వతం చేసే వారికి కాకుండా, మీ జీవితానికి చేయూత నిచ్చే వారికే ఓటు వేయాలని, అందులో ముఖ్యంగా ఏనుగు గుర్తుకే ఓటు వేసి, ఆశీర్వదించాలని అనితా రెడ్డి ప్రజలను అభ్యర్థించారు

# చేవెళ్ల గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

- ఎవరు ఎన్ని ప్రలోభాలు పెట్టిన తలవగొద్దు
- ఎన్నికల అనంతరం పేదలందరికీ ఇల్లు
- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



రోడ్డు షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (మే 08): బిజెపికి ఓటు వేస్తే రిజర్వేషన్లు రద్దవుతాయని, కాంగ్రెస్ కు ఓటు వేస్తే రిజర్వేషన్లు పెరుగుతాయని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అంగడి చిట్టంపల్లి కండ్లపల్లి మన్నెగూడ సోమాన్ మేదికొండ తదితర గ్రామాలలో స్థానిక నాయకునితో కలిసి ఎంపీ రంజిత్ రెడ్డికి ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిజెపి బిఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ పార్టీపై కుట్ర చేస్తున్నాయని అన్నారు. వారి కుట్రాలను తిప్పి కొట్టాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి గెలుపు కోసం పనిచేసినప్పుడే అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని ఎంపీ రంజిత్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ళతో పెదలకు సొంత ఇంటి కల నెరేరుతుందని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. పార్లమెంటు ఎన్నికల అనంతరం రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం రఘునాథ్ రెడ్డి సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శిలు పెంటయ్య, శ్రీనివాస్ రెడ్డి, హాజీం పటేల్, ఎంపిటిసి ఆరిఫ్ ఖాన్, మాజీ సర్పంచ్ అనంతరెడ్డి, సీనియర్ నాయకులు పా నరసింహారెడ్డి, శ్రీనివాస్ గుప్తా, వెంకటేశం గుప్తా, శివారెడ్డి, సుభాన్ రెడ్డి, యువ నాయకులు మధుసూదన్, శ్రీనివాస్, రవి, మండల మహిళా నాయకురాలు బలమని, వీరేష్, సురేందర్, గోవర్ధన్, శ్రీకాంత్ వివిధ గ్రామాల కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయం

– మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి



ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మే 08) : మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయమని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామ పరిధిలోని సాయి ఎంక్లేవ్‌లో బుధవారం గ్రామ శాఖ అధ్యక్షుడు బైండ్ల జంగయ్య ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజులలోనే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఐదు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు చెయ్యి గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది పట్నం సునిత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మండల పార్టీ అద్యక్షుడు కర్రె రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె బాబు రావు, ఘట్‌కేసర్ మండల ఎన్నికల కమిటీ సభ్యులు చిప్పల నర్సింగ్ రావు, మాజీ ఉపసర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, నాయకులు చంద్రారెడ్డి, కొప్పుల యాదగిరి, మహేష్, రాధారం కృష్ణ, ఈరగోని వెంకటేష్, మాటూరి రవి కుమార్, దయ్యాల అంజనేయులు, మొగుళ్ళ సంతోష్ కుమార్ గౌడ్, తలారి జంగయ్య, యాట రాజు, బైండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను చిత్తు చిత్తుగా ఓడించాలి

- నిరంకుశ పాలనకు నిదర్శనం గత ప్రభుత్వం
- తుంగ తుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న తుంగ తుర్తి శాసన సభ్యులు మందుల సామెల్

మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 08): జరగనున్న ఒక పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి బిఆర్ఎస్ పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ దేశంలో సమగ్ర అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ రావాలని, దేశ ప్రజల కోసం గాంధీ కుటుంబం ప్రాణాలను సైతం త్యాగం చేసారని ఈ సందర్బంగా గుర్తు చేశారు.కానీ దేశం కోసం బి ఆర్ ఎస్, భాజపా ఏమి చేసిందో ప్రజలకు తెలుపాలని అన్నారు. కెసిఆర్ చరిత్ర ఈటెలకు ఎంత తెలుసో ఈటెల చరిత్ర నాకు అంతే తెలుసని అన్నారు.బంగారాన్ని రాయగా వన్నె తెలుస్తది, స్నేహం చేస్తే వారి చరిత్ర తెలుస్తుందని తెలిపారు. దేశంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని ధీమా వ్యక్తంచేశారు.ఉద్యమకారులను బి ఆర్ ఎస్ పట్టించుకున్న పాపన పోలేదని, జెండా మోసి, జైల్లో మగ్గిన వారిని బి ఆర్ ఎస్ పార్టీ గుర్తించక పోవడం బాధాకరమని అన్నారు. అదే కాంగ్రెస్ పేద వాళ్ళని సైతం అక్కున చేర్చుకొని టికెట్ ఇవ్వడంతో తుంగతుర్తి నియోజకవర్గం లో 50 వేల మెజార్టీ తో పొల్లు పొల్లు గా గెలిచామని అందుకు కారణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు.సోనియా గాంధీ దయ వల్లే తెలంగాణ సిద్దించిందని, సిద్ధించిన తెలంగాణ నయవంచనకు గురికావడమే కాకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు కృంగిపోతున్నా, గత ప్రభుత్వం పట్టించుకున్న పాపన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మల్కాజ్ గిరి లో కాంగ్రెస్ అభ్యర్థి సునితా మహేందర్ రెడ్డి బ్రహ్మాడంగా బంపర్ మెజార్టీ తో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నత్తి మైసయ్య , మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మందుల సూర్య కిరణ్,అసర్ల బీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ సిబ్బందికి ఇబ్బందులు కలుగకుండా

# అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

- వికారాబాద్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మే08):పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వికారాబాద్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం ఆయన జిల్లా కేంద్రంలోని మేరీ ఏ నాట్ పాఠశాలలో పార్లమెంటరీ ఎన్నికల దృష్ట్యా వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, ఫెసిలిటేషన్ కేంద్రాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు, సౌకర్యాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు సమకూర్చుకోవాలాన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాల వద్ద టెంట్లు, నీటి సౌకర్యం, వీల్ చైర్ల , నిరంతర విద్యుత్తు , ఫ్యాన్లు ఉండేవిధంగా ఏర్పాట్లను చేపట్టాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకునేందుకు రెండు రోజుల సమయం పొడిగించడం జరిగిందని, మే నెల 10వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఇప్పటికీ ఓటు వేసుకొని పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు సమాచారాన్ని చేరవేసి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక చొరవ చూపాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి మల్లేశం, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్, ముఖ్య ప్రణాళిక అధికారి అశోక్, జిల్లా లైబ్రరీ కార్యదర్శి సురేష్ బాబు , సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీకీలో భారీ చేరికలు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మే 08): దౌల్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి మాజీ సర్పంచ్ భీములు వార్డ్ మెంబెర్ బుజ్జమ్మ సింగల్ విండో డైరెక్టర్ మొగులప్ప తో పాటు 120మంది కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటరావు, మాజీ జెడ్పిటిసి మోహన్ రెడ్డి, ఎంపీటీసీ మంజుల దస్తప్ప, కొండ గోపాల్, బి. నరేందర్, టి. ఆనంద్, వెంకట్, రాములు, జి. రాములు, వార్డు మెంబర్లు సూరారం సాయిలు అంజి తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణ కోసం బిజెపికి ఓటు వేయండి

శ్రీరామ కాలనీలో బిజెపి నాయకుల ఇంటింటి ప్రచారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 08):ధర్మం కోసం,దేశ రక్షణ కోసం బిజెపికి ఓటు వేసి నరేంద్ర మోదీని మూడోసారి ప్రధానమంత్రిని చేయాలని మాజీ ఎంపీటీసీ కపిల్ గౌడ్, 17వ వార్డు కౌన్సిలర్ ప్రశాంతి శ్రీధర్ గౌడ్ శ్రీరామ కాలనీ ప్రజలను కోరారు.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా బుధవారం బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.దేశ రక్షణ ధర్మం కోసం పని చేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు.దేశ ప్రజల రక్షణ కోసం ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో కృషి చేశారన్నారు.కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులు తమ స్వార్థం కోసమే పని చేస్తారన్నారు.ప్రజలంతా ఏకమై బిజెపి పార్టీకి ఓటు వేసి చేవెళ్ల లో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి,దేశంలో మరోసారి నరేంద్ర మోదిని ప్రధానమంత్రిని చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మనోజ్,శ్రీను, సంతోష్,రాహుల్,సునీల్,శర్మ, నరేష్ ఆడప్ప, గణేష్ చించోలే, ఆకాష్,శివ,బిజెపి, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# దేశంలోని అన్నివర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

- అవినీతి, అసమర్థ విధానాలతో బిజెపి, బిఆర్ఎస్‌లు ప్రజావిశ్వాసం కోల్పోయాయి
- లోక్‌సభ ఎన్నికల తీర్పుతో రాహుల్‌గాంధి ప్రధానిగా కేంద్రంలో కూడ కాంగ్రెస్ ప్రజాపాలన తథ్యం
- ఉమ్మడి జిల్లాల్లో రెండు పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులదే ఘనవిజయం
- అప్పారెడ్డిపల్లిలో ప్రజలతో ముఖాముఖిలో మాడ్గుల జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి



ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 08): దేశంలోని అన్నివర్గాల ప్రజల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని, గడిచిన పదేండ్ల కాలంగా బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో పేద, మధ్యతరగతివర్గాల ప్రజలజీవితాలు దుర్భరమైనట్లు మాడ్గుల మండల జడ్‌పిటిసి సభ్యులు, రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. దేశంలోని నల్లధనాన్ని వెలికితీసి ప్రతి జన్‌ధన్ ఖాతాలో 15లక్షల రూపాయల జమచేస్తానన్న ప్రధాని నరేంద్రమోది పదేండ్లు గడిచినా ఒక్క రూపాయి కూడ జమచేయలేదని, గతంలో ఇచ్చిన అనేక హామిలను విస్మరించి ఈ లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధిపొంది మరోమారు అధికారం దక్కించుకునేందుకు బిజెపి నేతలు ప్రజలకు కొత్త హామిలను ఎరవేస్తున్నట్లు ఆయన విమర్శించారు. మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ పల్లేటి జంగమ్మయాదయ్య, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్ధతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్‌పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలోని గడప గడపకు తరుగుతూ తెలంగాణలో అమలవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలుచేసే ఐదు న్యాయ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామ సమీపంలో మహత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం పనులు చేస్తున్న కూలీల వద్దకు చేరుకొని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధిహామి రోజువారి కనీసకూలి 400 రూపాయలకు పెంచనున్నట్లు తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ శాసనమండలి ఎన్నికల కోడ్ కారణంగా మన ప్రాంతంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా ఉచిత విద్యుత్తు అమలుకాలేదని, జూన్ 5 నుండి అర్హులైన ప్రతి ఒక్కరు 200 యూనిట్ల వరకు ఎలాంటి బిల్లులు చెల్లంచకుండ ఉచితంగా విద్యుత్తును వాడుకోవచ్చని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుపక్షపాతి అని, ముఖ్యమంత్రి యాసంగి సీజన్ రైతుభరోసా నిధులు రైతుల ఖాతాల్లోకి జమచేసినప్పటికి రైతు వ్యతిరేక పార్టీలు దాన్ని అడ్డుకొని అన్నదాతలకు అన్యాయం చేశాయని ప్రభాకర్‌రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన ప్రతి హామిని తూచా తప్పక నెరవేర్చడమే కాకుండ ఈ యేడాది ఆగస్టు 15లోగా అర్హులైన రైతులందరికి 2లక్షల రూపాయల లోపు రుణమాఫీ ఏక కాలంలో చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకుంటుందని ఆయన ఉద్ఘాటించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలుతో జీర్ణంచుకోలేని విపక్ష బిఆర్ఎస్, బిజెపిలు కాంగ్రెస్‌పై దుష్ప్రచారానికి ఒడిగట్టి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నట్లు, కాంగ్రెస్‌పై బురదజల్లేందుకు ఎవరెన్ని కుయుక్తులు పన్నినా నాలుగో విడత లోక్‌సభ ఎన్నికలతో పాటు మిగతా మూడు విడతల ఎన్నికల్లో సైతం ప్రజల ఆధరాభిమానాలతో అత్యధికస్థానాలు కాంగ్రెస్ అభ్యర్థులు కైవసం చేసుకొని కేంద్రంలో రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకావడం ఖాయమని జడ్‌పిటిసి దీమా వ్యక్తం చేశారు. పేదలందరికి సంక్షేమ, అభివృద్ధి పథకాలు దక్కాలంటే కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలని, ఈనెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో ప్రజలందరు కాంగ్రెస్‌కు మద్ధతిచ్చి డాక్టర్ మల్లు రవిని ఎంపిగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉడుతల యాదయ్యగౌడ్, లక్ష్మారెడ్డి, వెంకటయ్య, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చెవుల మణికిరణ్



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (మే 06) : పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పసుమాముల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చెవుల మణికిరణ్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, బాటసింగారం ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ కొత్తపలి జైపాల్ రెడ్డి, కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేశారు. ఎమ్మెల్యే మణికిరణ్ మెడలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల తరువాత రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అవుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని రాబోయే రోజుల్లో గ్రామాస్థాయిలో ఆ పార్టీ భూస్థాపితం అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన చెవుల కిరణ్ పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేసి పార్టీ బలోపేతానికి పాటుపడాలని సూచించారు. మణికిరణ్ మాట్లాడుతూ పార్టీ తన పై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా శక్తి వంచన లేకుండా పాటుపడుతానన్నారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులతో సమన్వయం చేసుకొని పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ చెవుల స్వప్నచిరంజీవి, కౌన్సిలర్లు సుప్రసేన్ రెడ్డి, పండుగల రాజు, నాయకులు చర్లపల్లి శంకరయ్య గౌడ్, చిట్టి రాజు గౌడ్, సరిపల్లి నర్సింహా గౌడ్, దర్శన్ గౌడ్, సోలో శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తులు పోయినంత మాత్రాన బీఆర్ఎస్ శక్తికి ఏమీకాదు



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 08) : కొంతమంది తమతమ వ్యక్తిగత పరిస్థితులతో బీఆర్ఎస్ పార్టీ నుండి వెళ్లిపోయి నంతమాత్రాన బీఆర్ఎస్‌కి ఎలాంటి నష్టం లేదని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు రాచమల్ల సురేష్ అన్నారు. నిన్న శంషాబాద్ మున్సిపాలిటీ నుండి కొందరు కౌన్సిలర్లు కాంగ్రేస్ పార్టీలో చేరిన సందర్బంలో ఆయల ఇలా స్పందించారు. వ్యక్తులు పోయినంత మాత్రాన శక్తికి ఎలాంటి నష్టం వాటిల్లదు బీఆర్ఎస్ పార్టీ ఒక శక్తి ఆయారాం గయారాంలను ఎప్పుడు పట్టించుకోదు. బీఆర్ఎస్ ఒక ఉధ్యమ పునాదుల్లోంచి పుట్టింది నేనో నువ్వో వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్ పని అయిపోయిందనుకుంటే అది మన భ్రమ మాత్రమేనని ఆయన అన్నారు. క్లిష్ట సమాయాల్లో పార్టీని వీడి పోతున్న వారిని ప్రజలు ఓటర్లు గమనిస్తున్నారు. ప్రజలు చాలా చైతన్యవంతులు ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి పధకాలు ఎలా వుండేవిఅని గత మూడు నెలలో కాంగ్రెస్ పార్టీ ప్రభూత్వ పాలనను చూసి ప్రజలు తెలుసుకుని ఎందుకు కాంగ్రేస్ పార్టీని గెలిపించామా అని బాధపడుతున్నారన్నారు. కాంగ్రేస్ బీజేపీలు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా రేపు పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ ఎస్‌కి 14 స్థానాలు కట్టబెట్ట బోతున్నారు. ఇది బీజేపీ కాంగ్రేస్ పార్టీలకు దిమ్మదిరిగే సమాదానం చెప్పబోతున్నారన్నారు. చేవెళ్ల పార్లమెంటు నియోజక వర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ని లక్ష ఓట్ల మెజార్టీతో చేవెళ్ల ప్రజలు గెలిపించబోతున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నీటిబుడగ లాంటి కాంగ్రేస్ మాయలో పడకుండ భవిషత్తు పూర్తిగా బీఆర్ఎస్ పార్టీదే కావున ఎవ్వరు పార్టీని వీడకుంటేనే మంచిదని రాచమల్ల సురేష్ అన్నారు.

## బీజేఎంసీలో ఎన్నికల నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 08) : ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటు వేసుకునేలా ఏర్పాట్లను చేపడుతున్నామని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ ప్రభుత్వ పాఠశాల, డిస్కవరి స్కూల్, హైదర్‌షాకోట్ ప్రభుత్వ పాఠశాల, పీరంచెరువు ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను కమిషనర్ శరత్‌చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఓటు వేసే ఓటర్ల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రధానంగా సానిటేషన్‌తో పాటు వేసవి నేపథ్యంలో సమస్యలు తలెత్తకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరి ఇన్‌స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్లు రామాంజులు, మల్లేష్, కృష్ణ, వెంకటేష్, సుభాష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్ విజయానికి ఇంటింటి ప్రచారం

### మీర్‌పేట్ బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( మే 08): బి ఆర్ ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం. భారత రాష్ట్ర సమితి పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించాలని బుధవారం మీర్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ 41 వ డివిజన్ కార్పొరేటర్ బొక్క రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లెల్గుడా గ్రామంలో, మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారంగా ఇంటింటి ప్రచారం చేయడం జరిగిందని భారత రాష్ట్ర సమితి మీర్పేట్ మున్సిపల్ అధ్యక్షులు కామేష్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నన్ని రోజులు కరెంటు కష్టాలు నీళ్ల కష్టాలు లేవని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నీళ్ల కష్టాలు కరెంటు కష్టాలు ప్రారంభమయ్యాయని అన్నారు. మళ్లీ కేసిఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని, పార్లమెంటుకు మన బి ఆర్ ఎస్ సభ్యులను పంపితే, రానున్న అసెంబ్లీ ఎన్నికలలోగా భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపి యాదవ్, శేఖర్ గౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 08) : గంధంగూడ కుమ్మరి సంఘం 6 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కమిటీ సభ్యులను సన్మానించిన దృశ్యం

# నరేంద్ర మోడీ నాయకత్వమే దేశానికి శ్రీరామ రక్ష

● ఈ నెల 11న జరిగే 'షా' బహిరంగ సభను విజయవంతంచేయాలి

● మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు కే.ఎస్ రత్నం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మే 08): వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ అనంత పద్మనాభ (ఎస్ ఏ పి) కళాశాల గ్రౌండ్ లో ఈ నెల 11న ఉదయం 11 గంటలకు నిర్వహించే కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు కే.ఎస్ రత్నం అన్నారు. బుధవారం ఎస్ఏ పి కళాశాల గ్రౌండ్ లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవ రెడ్డి ఆధ్వర్యంలో 11న కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా వికారాబాద్ వస్తున్న సందర్భంగా విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నరేంద్ర మోడీ నాయకత్వానమే దేశానికి శ్రీరామ రక్ష అని,మోడీ నాయకత్వంను ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు.నవ సమాజ నిర్మాణం కోసం నరేంద్ర మోడీ దేశానికి,చేవెళ్ల అభివృద్ధికి బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి అవసరమన్నారు.3 లక్షల ఓట్ల మెజార్టీతో బీజేపీ అభ్యర్థి కొండా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎంపీగా ఉన్న కొండ బీజాపూర్ -హైదరాబాద్ హైవే ని సంక్షన్ చేయించారని రంజిత్ రెడ్డికి పనులు చేయించడం చేతకాలేదని మండిపడ్డారు. ప్రజల నీతి నిజాయితీ కలిగిన కొండ విశ్వేశ్వరరెడ్డిని గెలిపించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి సంగతి అయితే మరీ దారుణంగా ఉందని బీఆర్ఎస్ అసలు పోటీలోనే లేదన్నారు.రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో ఎంపీగా నిలబడితే గెలవలేమనే ఉదేశ్యంతో కాంగ్రెస్ లోకి వచ్చారన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి చరిత్ర దొంగల చరిత్ర అని,హిందువుల ఆరాధ్య దైవమైన హనుమాన్ గుడిని కూల్చివేసి,దేవుని భూములను ఆక్రమనిచ్చారని,అసైన్డ్ భూములను, కోడిగుడ్ల స్కామ్‌లు చేశారని ఆరోపించారు.రంజిత్ రెడ్డి దొంగదారిన గెలవాలని,డబ్బుల సంచులతో వచ్చి ఓట్లు కొనే అవకాశం ఉందని,ప్రతి ఒక్కరు అలెర్ట్ గా ఉండాలన్నారు.బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డిని గెలిపించిన వెంటనే హైదరాబాద్- వికారాబాద్,శంకర్ పల్లి- తాండూరు,శంషాబాద్ కడమూర్ మీదిగా 4 లైన్స్ రోడ్లు వేసి జిల్లాకు అనుసంధానం చేస్తామని హామీ ఇచ్చారు.కేంద్ర మంత్రి అమిత్ షా బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డిని గెలిపించేందుకు బహిరంగ సభలో పాల్గొంటారని దానిని విజయవంతం చేయాలని బీజేపీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రభరి కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు శివరాజ్,నాయకులు శ్రీకాంత్,పోకల సతీష్,కెపి రాజు,నవీన్, వికారాబాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్ల నందు తదితరులు ఉన్నారు.

# అద్దంకి దయాకర్‌పై కీసరలో భాజాపా నేతల ఫిర్యాదు



అద్దంకి దయాకర్‌పై కీసర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న భాజాపా నేతలు.

కీసర,మేజర్‌న్యూస్:కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అద్దంకి దయాకర్ అనుచిత వాఖ్యలు చేశారంటూ నాగారం మున్సిపల్ భాజాపా నాయకులు కీసర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మేడ్చల్ జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి మంచాల మహేందర్ ఆధ్వర్యంలో బిజేపీ నాయకులు కీసర సిఐ వెంకటయ్యను కలిసి అద్దంకిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంచాల మహేందర్ మాట్లాడుతూ హిందువుల ఆరాధ్య దైవం శ్రీరామచంద్రుడు పై జగన్మాత సీతామాత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అద్దంకి దయాకర్ తక్షణమే బహిరంగ క్షమాపణ హిందువులకు చెప్పాలని డిమాండ్ చేశారు. అద్దంకి భద్రాచలం వెళ్లి ఆ సీతారాములు దర్శనం చేసుకుని తలనీలాలు ఇచ్చి సాష్టాంగ నమస్కారం చేసి చేసిన పాపాన్ని కడుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు ఎవరు చేసినా తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, మాజీ జెడ్పిటిసి మునిగంటి సురేష్, సీనియర్ నాయకులు బొమ్మిడి బుచ్చిరెడ్డి, బొగారం ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గణపురం శ్యాంసుందర్ శర్మ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కప్పరగల్ల కర్ణాకర్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రామారం మహేందర్ గౌడ్, నాగారం మున్సిపల్ అధ్యక్షులు బుధవరం వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శులు కొండబోయిన నాగరాజు యాదవ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, నాగేశ్వరరావు, ఏనుగు మునీశ్వర్ రెడ్డి, ఏనుగు మహేందర్ రెడ్డి, పొడవల్ల రవి, కొండేటి రాజశేఖర్ రెడ్డి, రామారం గిరి గౌడ్, భరత్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# మాదిగలకు సామాజిక న్యాయం బిజెపితోనే.. అందుకే బిజెపిని గెలిపిద్దాం....

● కమలానికి ఓటు వేసి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

● మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాదిగ

● మొమిన్‌పేట్ మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న ఆనంద్ మాదిగ.

మొమిన్‌పేట్,మేజర్‌న్యూస్(మే08):మాదిగలకు బీజేపీతోనే సామాజిక న్యాయం జరుగుందని,అందుకు బీజేపీని గెలిపించాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ మాదిగ తెలిపారు.బుధవారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని రాంనాథ్‌గుడుపల్లి, మల్‌రెడ్డిగూడ, గోవిందపురం,టేకులపల్లి గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కమలానికి ఓటు వేయాలని కోరారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.....భారతీయ జనతా పార్టీ బలపరిచిన చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించి భారత ప్రధాని నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాల ఇవ్వాలంటే మే 13న జరగబోయే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తు పైన ఓటేసి ఘనంగా గెలిపించాలన్నారు.70 ఏళ్ల పేదరికం 30 ఏళ్ల పోరాటం అనే అంశాలపై మాదిగ మాదిగ ఉప కులాలు కొట్టుమిట్టాడుతున్న సందర్భంలో నరేంద్ర మోడీ ఎంతో ఉన్నతమైన ఆలోచన విధానంతో మాదిగలు నిర్వహించుకుంటున్న వేదికపై కొచ్చి మీ సమస్యకు పరిష్కారం చూపించని రాజకీయ నాయకులు చేసిన తప్పుకు రాజకీయ నాయకుడైన నేను క్షమాపణ చెప్తూ ఈ సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారన్నారు.అనంతరం వెనువెంటనే అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ఏడుగురు ధర్మాస నుండి ఏర్పాటు చేయించి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరిగే విధంగా సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించడం జరిగిందన్నారు. అది రేపు మాపో ఫలితాలు వెలబడనుందని ఈ క్రమంలో మాదిగలంతా నరేంద్ర మోడీకి అండగా ఉండాలని తెలిపారు.ఇంత అన్యాయాన్ని దూరం చేయబోతున్న నరేంద్ర మోడీకి అండగా ఉండి ఓటేస్తే రుణం తీర్చుకున్న వాళ్లుగా మిగిలిపోతామని లేనిచో ద్రోహులుగా మిగిలిపోతామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తానేం నరసింహ మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్,ఎంఆర్‌పిఎస్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల పార్లమెంట్ గడ్డ పై ముచ్చటగా మూడోసారి

# గులాబీ జెండా ఎగరాలి

● గతంలో రెండు సార్లు ఇద్దరు కారు గుర్తుపై గెలిచిన వారే

● బిఆర్ఎస్ పార్టీ నేత నర్సింహులు వెల్లడి



ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

తాండూరు మేజర్ న్యూస్ (మే 08): చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్‌లో ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగారలి అని తాండూరు పట్టణంకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత సాయి పూర్ నర్సింహులు పేర్కొన్నారు. గతంలో రెండు సార్లు ఇప్పుడు బిజెపి, కాంగ్రెస్ పార్టీ ల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులు కారు గుర్తుపై గెలిచిన వారే అని ఆయన గుర్తు చేశారు. చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లో బి ఆర్ ఎస్ పార్టీ కి మంచి ఆదరణ పట్టు ఉన్నదని ఆయన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుదవారం నాడు తాండూరు టౌన్‌లోనీ తొమ్మిదో వ వార్డులో ప్రచారాన్ని సాగించారు. కల్ల బొల్లి మాటలు చెప్పే బిజెపి, కాంగ్రెస్ పార్టీ లను ప్రజలు నమ్మే స్థితిలో లేరు అని అన్నారు ఆరు గ్యారంటీ లతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఎంతో మంచి వ్యక్తి ఇన కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని కోరారు. మున్ముందు మంచి రోజులు వస్తాయని ఆయన అన్నారు. అభివృద్ధి బి ఆర్ ఎస్ పార్టీ లోనే సాధ్యం అవుతుంది అని నర్సింహులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రొంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం



ఇంటింటికి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బంట్వారం, మేజర్‌న్యూస్ (మే 08): బంటారం మండల పరిధిలోని రొంపల్లి గ్రామంలో టిఆర్ఎస్ గెలుపు కోసం రొంపల్లి సర్పంచ్ భర్త చంద సింగ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... టిఆర్ఎస్ హయాంలో 24 గంటలు కరెంటు ఇంటింటికి మంచి నీరు కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్, రైతు బీమా రైతుబంధు లాంటి రైతులకు మేలు చేసే పథకాలు అందించామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో అబద్ధాలు చెప్పి మోసం చేశారన్నారు. ఎంపీ ఎలక్షన్‌లో టిఆర్ఎస్ పార్టీని అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటే వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, రాజు, వీరేశం బాబు, డాక్టర్ రాములు, టి హనుమంతు, బైండ్ల అంజి తదితరులు ఉన్నారు.

## చెల్లాపూర్‌లో బీఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారం చేస్తున్న దృశ్యం

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మే 08): మండలంలోని చెల్లాపూర్‌లో బీఆర్ఎస్ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. మాజి ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మన్నే శ్రీనివాస్ రెడ్డికి కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ గ్రామ మాజీ అధ్యక్షులు ఎస్ఆర్ లక్ష్మప్ప, మాజీ జడ్పీటీసీ పకిరప్ప, ఆర్. మహేష్, కే. రాఘువేందర్, కే. బాలప్ప, గొల్ల మహిపాల్, కే లింగప్ప, సి. గోవర్ధన్, ఎస్. రాములు, గుమ్మి మహిపాల్, పి. గబ్బర్ సింగ్, అంనతప్ప, శివనోళ్ల, రాజు, దాసరి తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్‌రెడ్డి రాజకీయ అజ్ఞాని

**-బీఆర్ఎస్ నాయకులకు రంజిత్‌రెడ్డికి అమ్మేస్తున్న ఎమ్మెల్యే**
**-3లక్షల మేజార్టీతో కొండా విజయం ఖాయం**
**-అసెంబ్లీ ఎన్నికల్లో భీం భరత్ ఓటమికి రంజిత్‌రెడ్డే కారకుడు**
**-చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం**





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 08)ఃరంజిత్‌రెడ్డి రాజకీయ అజ్ఞాని అని, పేదలకు సేవ చేయడానికి రాలేదని, డబ్బులు సంపాదించడానికే రాజకీయాల్లోకి వచ్చాడని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం విమర్శించారు.చేవెళ్లలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... రంజిత్‌రెడ్డి చరిత్ర చేవెళ్ల ప్రజలందరికి తెలుసని, ఐదేళ్లలో పాలన అభివృద్ధిలో విఫలమయ్యాడని మండిపడ్డారు. చేవెళ్లలో ఒక అభివృద్ధి పని చేయడలేడని విమర్శించారు. బీఆర్ఎస్ టికెట్ ఇస్తే పార్టీకి మోసం చేసి బీజేపీలో చేరడానికి ఎంతో ప్రయత్నించారని పార్టీ పెద్దలు నిరాకరించడంతో కాంగ్రెస్‌పార్టీలో చేరి టికెట్ తెచ్చుకున్నాడని మండిపడ్డారు.అసెంబ్లీ ఎన్నికల్లో భీంభరత్ ఓటమికి రంజిత్‌రెడ్డే కారకుడని, సిగ్గుమాలిన రాజకీయాలు చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. చేవెళ్లగడ్డకు 30ఏళ్లుగా సేవ చేస్తున్నానని, చేవెళ్లను అభివృద్ధి చేయడానికి చాలా మంది ఉన్నారని చెప్పారు. డబ్బులతో రాజకీయాలు చేయాలంటే చేవెళ్ల ప్రజలు అమాయకులు కాదని, చైతన్యవంతులని పేర్కొన్నారు. చేవెళ్ల గడ్డ వాసికి ఓట్లు వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, నాన్‌లోకల్ వ్యక్తులను నమ్మే పరిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్ నాయకులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలెయాదయ్య రంజిత్‌రెడ్డికి అమ్మేస్తున్నాడని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌ది దివాలాకోర్ గ్యారంటి అని, ఆరు గ్యారంటిలో బస్సు గ్యారంటి తప్పా ఏది చేయడలేరని, గ్రామాల్లో బస్సులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చేవెళ్ల గడ్డపై బీజేపీ 3లక్షల మేజార్టీతో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల గుణగణాలు, నీతి, నిజాయితీ చూసి ప్రజలు ఓట్లు వేస్తారని తెలిపారు. దేశానికి మోడీ గ్యారంటి అని, దేశభద్రత, పేదరిక నిర్మూలన అట్టాడుగు వర్గాల రక్షణ కోసం మోడీ ఎంతో కృషి చేశారని, రామమందిర్, 370ఆర్టికల్, త్రిబుల్ తలాక్ వంటివి మోడీతోనే సాధ్యమైందన్నారు. చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరేస్తామన్నారు.

బీజేపీ రోడ్డు షో విజయవంతం చేయాలి

బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రోడ్డు షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో సాయంత్రం 5గంటలకు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రోడ్డు షో ఉంటుందని, ఈ రోడ్డు షో కార్యక్రమానికి 5వేల కార్యకర్తలను తరలిస్తున్నట్లు తెలిపారు. బూత్‌స్థాయి, బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున్న తరలిరావాలని కోరారు. అదేవిధంగా ఈనెల 10న హైదరాబాద్‌లో నరేంద్రమోడీ రోడ్డు షో, 11న వికారాబాద్‌లో అమిత్ షా రోడ్డు షో కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం చేవెళ్ల మండలం దేవరంపల్లి, షాబాద్ మండలం నాన్‌ధర్‌ఖాన్‌పేట్, దామర్లపల్లి గ్రామాల నుంచి దాదాపు 200 మంది వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరారు. ఈసమావేశంలో ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాండురంగారెడ్డి, జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సామ మాణిక్యరెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణాగౌడ్, నాయకులు వైభవ్‌రెడ్డి, రాంచెంద్రయ్య, ఆశోక్, శర్వలింగం, మల్లేష్, ఎస్సీమోర్చా మండల ఉపాధ్యక్షులు గూడెపు సత్తయ్య తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ బస్సు యాత్రతో కాంగ్రెస్, బిజెపి పార్టీకి గుబులు





మణికొండ, మేజర్ న్యూస్ (మే 8)ః బిఆర్ఎస్ బస్సు యాత్రతో కాంగ్రెస్, బిజెపి పార్టీకి గుబులు పట్టుకుందని రామక్రిష్ణారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని చెవేళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌రావుని అత్యధిక మెజార్టితో గెలిపించాలని కొరుతూ మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, మాజీ ఎంపిపి. తలారి మల్లేష్, మున్సిపల్ అధ్యక్షులు బుద్దొలు శ్రీరాములు ఆద్వర్యంలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ అంటేనే తెలంగాణను ప్రపంచ చిత్రపటంలో ఉంచారని అన్నారు. 10 సంవత్సరాల పాలనలో కెసిఆర్ వల్ల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, ఆయన తీసుకోచ్చిన పథకాలు కాంగ్రెస్ కొనసాగిస్తుంది కాని కొత్తగా చేసిందేమి లేదని అన్నారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వసంతచౌహన్, ఆలస్యం నవీన్‌కుమార్, బుద్దొలు కావ్య శ్రీరాములు, శైలజావినోద్, పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ కుంబగళ్ల ధనరాజ్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, సినియర్ నాయకులు సీతారాం దాస్, అందె లక్ష్మన్‌రావు, లక్ష్మయ్య, రాజేంద్రప్రసాద్, మున్సిపల్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, విఠల్, నరేందర్, మల్లేస్, బాబులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్‌కు విజయం : జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు,మేజర్ న్యూస్ (మే 08): పటిష్టమైన నాయకత్వం, కార్యకర్తల పటుత్వం, ప్రజల బలంతో చేవేళ్లలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని నేదునూరు గ్రామంలో వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్,సీనియర్ సోలిపేట అమరేందర్‌రెడ్డి, ఇద్రకంటి రాకేష్ గౌడ్ ఆధ్వర్వంలో ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ....దేశంలో సంక్షేమం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, పదేళ్ళ బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో పేదోడిని దోచి, పెద్దోడికి పెట్టారే తప్ప, పేదలకోసం ఓరగబెట్టింది ఏమి లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల పక్షాన నిలబడే పార్టీ అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కులమతాలకు తావులేకుండా అభివృద్ధి సంక్షేమ పథకాలలో న్యాయం జరుగుతుందని అన్నారు. పదేళ్ళ పాలన విసుగు చెందిన తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను ఇంటింటికి పంపించారని, కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని జూన్ 4 తర్వాత ఇంటికి పంపించడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. చేవేళ్ళలో రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, వరికుప్పల బాబు, అంకగళ్ల దర్శన్ ఎండి పర్వేజ్,ఎం.డి సద్దాం, సోహైల్ బేగ్, సంజీవ, వెంకటయ్య, రవి, మల్లగల్ల మహేందర్, నీరటి నాగరాజు, ఏ.రాకేష్, ఎం.కరుణాకర్‌రెడిడ, ఆరోగ్యరెడ్డి, రంగని బిక్షపతి,సుక్క మహేష్,నాగని శ్రీరాములు, ఆదిరాళ్ల సుదాకర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

**నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మేకల ప్రవీణ్ యాదవ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 08) : ప్రజలు కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలోనే విసుగెత్తిపోయారని, తిరిగి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఆదరిస్తారని నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మేకల ప్రవీణ్ యాదవ్ అన్నారు. బుధవారం మంచిరేవులలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే విషయం అర్థం చేసుకున్నారన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ అవసరం అందరికీ అర్థమైందన్నారు. ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీనే తిరిగి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌యాదవ్, జీడీ క్రాంతి, ఎన్.స్వామి, వెంకటేష్ ముదిరాజ్, ప్రవీణ్ ముదిరాజ్, కిట్టు, శ్రీరాములు, శ్రీనివాస్ ముదిరాజ్, ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే బడుగు,బలహీనవర్గాల అభ్యున్నతి

**- టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికారప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డిలు**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 08): కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలోనే బడుగు, బలహీనవర్గాలకు సంక్షేమ పథకాలు దక్కి వారి అభ్యున్నతి సాధ్యపడుతుందని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కార్యవర్గసభ్యులు, ఆమనగల్లు సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఆయల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా గౌరవాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు.కేంద్రంలో రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే ప్రజలంతా ఈనెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో చేతిగుర్తుకు ఓట్లువేయాలని వారు కోరారు. కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్ధతుగా నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామిని అమలుచేస్తుందని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 5 న్యాయ పథకాలను అమలుచేసి బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో వెలుగులు నింపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, విఠలయ్యగౌడ్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామాంజనేయ కళా నాట్య మండలికి శ్రీనివాస్‌యాదవ్ విరాళం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 08) : మండల పరిదిలోని చంద్రధన గ్రామంలో సీతారామాంజనేయ కళా నాట్య మండలి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ రాయబారం పౌరానిక పద్య నాటకం ప్రదర్శించడం జరిగింది. పూరాణ గాథలు, సాంస్కృతిక కళలకు గ్రామీణ ప్రాంతాల్లో జీవంపోస్తున్న యువతను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సివిల్ శ్రీనివాస్ యాదవ్ సీతారామాంజనేయ కళానాట్య మండలి సభ్యులకు 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేవారు. విరాళం రూపాయలను బండేలా దామోదర్ రెడ్డికి బుదవారం శ్రీనివాస్‌యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్ మాట్లడుతూ గ్రామీణ కళలను వెలికితీసి వాటికి జీవం పోస్తున్న ప్రతి కళాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోక్తాల జంగయ్య గౌడ్, కటికల శేఖర్‌యాదవ్, నిదురం యాదయ్య, మాజీ సర్పంచ్ రాములు, రాఘవాచారి, కటికల మల్లేష్ , నిదురం చెన్నయ్య, లక్ష్మీకాంత్, నరేష్ , గణేష్, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుటుంబంపై ఆరోపణలు సహించేది లేదు

- కాంగ్రెస్ కార్యకర్తల జోలికొస్తే ఖబర్దార్
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు.

బషీరాబాద్, మేజర్ న్యూస్ (మే 08):తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,ఆయన కుటుంబ సభ్యులపై ఆరోపణాలు చేస్తే సహించేదిలేదని బషీరాబాద్ మండల కాంగ్రెస్ నేతలు తెలిపారు.బుధవారం వారు బషీరాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా బషీరాబాద్ అంబేద్కర్ కూడలిలో నిలబడి మాజీ ఎమ్మెల్యే బాబాయ్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజుగుల శ్రీశైల్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పై కుటుంబంపై కాంగ్రెస్ పార్టీ నాయకులపై బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చిన కార్యకర్తల పై నోరు జారడం పై కాంగ్రెస్ పెద్దలు మండిపడ్డారు. అక్రమ దందాలు చేసేది ఎవరో తాండూర్ ప్రజలకు తెలుసన్నారు.మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, కుటుంబం తాండూర్‌లో మాఫియా గుంపుగా ఉండి తాండూర్‌ను నాశనం చేశారని వారు ఆరోపించారు.ఇప్పుడు గురిగింజ మాదిరిగా మాట్లాడుతున్నారన్నారు.ఇసుక దందా చేసింది మీరని వాగుల దగ్గర ఉండి వసూలు చేసింది మీరు,మీ కుటుంబ సభ్యులు అన్నారు. బీఆర్ఎస్‌లో వీడి కాంగ్రెస్‌లో చేరిన వారిని దొంగ నాయకులు అన్నారని, మరి మీ మాజీ శాసనసభ్యులను ఏమనాలి? మీ పై నమ్మకం లేక మీరు చేసే దందాలు, అరాచకాలు చూడలేక పార్టీని వీడి మా పార్టీలకు వస్తున్నారని పేర్కొన్నారు. మా శాసనసభ్యులు మనోహర్ రెడ్డి కుటుంబం చేసే మంచి పనులు చూసి ఓర్వలేక మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఇసుక దందా అంటే ప్రజలకు ప్రభుత్వం పరంగా డీడీలు కట్టించి దర్జాగా తీసుకునే విధంగా అందుబాటులోకి తెచ్చామన్నారు.అక్రమ దందాలకు మా ఎమ్మెల్యే సహకరించడని తెలిపారు. నియోజకవర్గంలో పోలీస్ వ్యవస్థను సర్వనాశనం చేసింది మీ మాజీ ఎమ్మెల్యే,మీ మాజీ ఎమ్మెల్యే తండ్రి ఎందరిపై అక్రమంగా తప్పుడు కేసులు పెట్టారో అందరికి తెలసని వారు అన్నారు.మేము ఏమిటో మా నిజాయితీ ఏమిటో తాండూర్ ప్రజలకు తెలుసని ఫర్టిలైజర్ షాపు నుండి ఆర్తి దుకాణం నుండి రైస్ మిల్లు నుండి ఆర్బిఎల్ వరకు మా ప్రస్థానం తెరచిన పుస్తకం అని అన్నారు.అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో కి వచ్చిన మా కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు.ఈ సమావేశంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి,వెంకటేష్ మహరాజ్,రాకేష్ మహారాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మన్ రావు,మాజీ మండల అధ్యక్షులు శంకరప్ప,రాము నాయక్,మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవరెడ్డి, శంకర్ రెడ్డి,మాణికి రెడ్డి, రవి నాయక్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బలహీనవర్గాల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించండి

- జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులు భూమొళ్ల కృష్ణయ్య



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులు భూమొళ్ల కృష్ణయ్య.

కోటపల్లి,మేజర్‌న్యూస్ (మే 08): చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను గెలిపించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులు భూమొళ్ళ కృష్ణయ్య అన్నారు. బుధవారం ఆయన కోట్పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం చేత కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావడం జరిగిందని, ఆరు గారెంటీలు 420 హామీలు నెరవేర్చడం లేని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. కెసిఆర్ పరిపాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు... కరోనా లాంటి విపత్తుల కాలంలో కూడా సంక్షేమ పథకాలు ఆపకుండా రైతులకు పెన్షన్ లబ్ధిదారులకు మహిళలందరికీ సంక్షేమ పథకాలు అవలంబించడం జరిగిందన్నారు. రెండు శాతం ఓట్లతోటి ఓటమి కాదంతో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఐదు నెలల లోనే ప్రజలకు దూరం అవుతుందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి రావలసిన ఎన్నో నిధులను ఇవ్వకుండా అడ్డుకోవడం జరిగిందన్నారు. ముస్లింలకు రిజర్వేషన్లు తీసివేస్తాను అని బహిరంగంగా బిజెపి నాయకులు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో మిగతా ఎస్సీ,ఎస్టీ,బీసీలకు కూడా రిజర్వేషన్లు తొలగిస్తారని ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారని అన్నారు. 13వ తారీకు జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉప్పరి మహేందర్, సీనియర్ నాయకులు కృష్ణ, రవి గౌడ్, కోటపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, అమర్నాథ్ రావు, అనిల్ కుమార్, రత్నయ్య, నర్సింలు, మోసిన్, నర్సింలు, తమ్మలి రమేష్, ఎగ్బాల్, తదితరులు పాల్గొన్నారు.

# సాధ్యం కాని హామీలను ఇస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువుగా దగా చేస్తుంది

- రుణ మాఫీ కాక పోతే తాండూరు ఎమ్మెల్యే రాజీనామా చేస్తాడా..?
- సవాల్ విసిరిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



రోడ్ షో లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (మే 08)ః సాధ్యం కాని హామీలను ఇస్తూ ప్రజలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు నిలువుగా దగా చేస్తున్నారని తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని ఎనిమిది వార్డుల్లో బుదవారం రాత్రి ఎన్నికల ప్రచారంను ధూం ధాం గా చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ... ఆగస్ట్ 15వ తేదీ వరకు రెండు లక్ష ల మేరకు రుణ మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పెద్ద మోసం అని ఆయన అన్నారు. రుణ మాఫీ కాక పోతే తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రాజీనామా చేస్తారా అని పైలెట్ రోహిత్ రెడ్డి సవాల్ విసిరారు. ఆరు గ్యారంటిలు చెప్పి అమలు చేయలేదు అని ఆయన అన్నారు. తాండూరు ప్రాంతం అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల మేరకు నిధులు తెస్తే ఎమ్మెల్యే రద్దు చేశారని ఆయన చెప్పారు. ఎక్కడ చూసినా తాము చేపట్టిన పనులే కనిపిస్తున్నాయని అన్నారు. బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తోనీ ఎలాంటి లాభం లేదు అని అన్నారు. మోసాలు చేసే కాంగ్రెస్ పార్టీ నీ నమ్మ వద్దు అని అన్నారు. అందరి మనిషి ఎంతో మంచి వ్యక్తి ఇన కాసాని జ్ఞానేశ్వర్ ను ఆదరించి గెలిపించాలని అని రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరులో చేపట్టిన ఈ రోడ్ షో ధూం ధాం గా సాగింది టౌన్ లో నీ మల్రెడ్డి పల్లీలో ప్రారంభమైన ఈ రోడ్ షో వివిధ వర్డులను కలుపుకొని గుండు పీర్ల వరకు సాగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు అప్పు, నరేందర్ గౌడ్, శ్రీనివాస్ చారి, నర్సింహులు, పలువురు ప్రజాప్రతినిధులు కౌన్సిలర్స్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగన వైద్య సేవలు అందించాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా: రఘునాథ స్వామి**



సమావేశంలో మాట్లాడుతున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా: రఘునాథ స్వామి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మే 08)ః జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా: రఘు నాథ స్వామి మెడికల్ ఆఫీసర్స్ ను కోరారు. బుధవారం మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.వో లు, ప్రోగ్రామ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్‌లతో కలిసి పీ.హెచ్.సీలు, యు.పి.ఎచ్.సీలు, బస్తీ దవాఖానలు, పల్లె ధవఖానాల మెడికల్ ఆఫీసర్స్ తో సమిక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , అన్ని ఆసుపత్రులను సమర్ధవంతంగా పర్యవేక్షించాలని అన్నారు. వైద్యాధికారులకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సి.పి.హెచ్.సీ శిక్షణను ఇప్పించారు. జిల్లాలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల పనితీరు, ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ పాత్ర, బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఇందులో ప్రధానంగా, సంక్రమించని వ్యాధుల స్క్రీనింగ్ సమగ్ర నిర్వహణ, ప్రాథమిక నేత్ర సంరక్షణ సేవలు, ఈ.ఎన్.టి సంరక్షణ సేవలు, స్క్రీనింగ్, మానసిక ఆరోగ్య రుగ్మతల నిర్వహణ, దంత ఆరోగ్య సంరక్షణ, వృద్ధాప్య ఆరోగ్య సంరక్షణ సేవల అమలుపై సూచనలు, సలహాలు ఇచ్చారు.



సమావేశంలో పాల్గొన్న మెడికల్ అధికారులు

# బొంపల్లిలో కార్డెన్ సెర్చ్

★ 75 వాహనాలను సీజ్ చేసిన పోలీస్ అధికారులు



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న పోలీస్ అధికారులు

దోమ, మేజర్ న్యూస్ (మే 08)ః పరిగి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్. పి. కోటి రెడ్డి ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు బుధవారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్,కార్డెన్ సెర్చ్ ప్రోగ్రాం లో 75 వాహనాలు సీజ్ చేయడం జరిగిందని దోమ ఎస్ ఐ ఆనంద్ కుమార్ ఒక ప్రకటనలో అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సైబర్ క్రైమ్, తాగి వాహనాలు నడుపరాదనీ, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిగి సీఐ శ్రీనివాస్, చెంగొముల్ ఎస్.ఐ.మధుసూదన్ రెడ్డి, కుల్కచర్ల ఎస్.ఐ. అన్వేష్ రెడ్డి, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పట్టుబడ్డ వాహనాలు

# దేశం అభివృద్ధి సాధించాలంటే మోడి మూడవసారి ప్రధాని కావాలి

● మల్కాజిగిరి బీజేపీ పార్టీ ఎంపి అభ్యర్థి ఈటెల రాజేందర్



సద్భవన్‌లోని జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న ఈటెల రాజేందర్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మే 08) : దేశం మరింత అభివృద్ధి సాధించాలంటే నరేంద్రమోడి మూడవ సారి ప్రధానమంత్రి కావల్సిన అవశ్యకత ఎంతో ఉందని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సద్భవన్‌లో బుధవారం ఉదయం కాలనీ వాసులతో అల్పాహార్ విందు కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు, ఎంపీపీ ఏనుగు సుదర్శణ్ రెడ్డితో కలసి ఆయన పాల్గొని మాట్లాడుతూ రెండువేల కోట్లు పెట్టి సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేశారని, అంతే కాకుండా నాలుగు కోట్ల మంది పేదలకు ఇండ్లు కట్టించారని గుర్తు చేశారు. మహిళల ఆత్మగౌరవం కాపాడడానికి 12 కోట్ల మరుగుదొడ్లు కట్టించారని, దేశ భద్రత విషయంలోను ఎక్కడా రాజీపడకుండా ముందుకు సాగిన వ్యక్తి ప్రధాని మోడి అని కొనియాడారు. తనకు ఓటు వేసి ఆశీర్వదిస్తే ఇటు రాష్ట్ర ప్రభుత్వంతో ప్రజలకు ఇచ్చిన హామీలపై కొట్లాడుతూ, కేంద్రం సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ మేరకు బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈ మేరకు వారికి పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఈటేల ఆహ్వానించారు. సాయంత్రం అన్నోజిగూడ వికలాంగుల కాలనీలోని ఆత్మీయ సమ్మేళనంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్, ఎంపీపీ ఏనుగు సుదర్శణ్ రెడ్డి, ఇతర నాయకులతో కలసి పాల్గొని కమలం పువ్వుకు ఓటు వేసి తనను గెలిపిస్తే వికలాంగులు అభ్యునతికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్, నాయకులు అచ్చిని నర్సింహా, గొంగళ్ళ బాలేష్, పల్లె బిక్షపతి గౌడ్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిల్డింగ్ స్లాబ్ కూలి ఒక్కరు మృతి, పలువురికి గాయాలు

● కొన్ని అంతస్తులు ఇల్లీగల్‌గా నిర్మాణాలు
● ఈ పాపం యజమాని, మున్సిపల్ అధికారులదే...
● మండి పడుతున్నా స్థానికులు



స్లాబ్ కూలి మృతి చెందిన వ్యక్తి

తాండూరు మేజర్ న్యూస్ (మే 08): వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఒక్క భవనం స్లాబ్ బుదవారం నాడు కూలి ఒక్క వ్యక్తి మృతి చెందగా పలువురు గాయపడ్డారు. ఈ సంఘటన తాండూరులో కలకలం రేపింది. పట్టణ సమీపంలోని హైదరాబాద్ రోడ్ మార్గంలో గల వరుణ్ మోటార్స్ షో రూమ్ వెనుకలో గల హాసన్ నగర్ లో ఒక వ్యాపారి నాలుగు అంతస్థుల భవనాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాణ పనులలో భాగంగా పనులు జరుగుతుండగా పై అంతస్తు లోని స్లాబ్ కూలిపోయింది. కింద కూర్చొని ఉన్నా వ్యక్తి పై పడడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడనే మృతి చెందగా మరి కొందరు గాయపడ్డారు. మృతి చెందిన వ్యక్తి బొమ్రాస్ పెట్ మండలం మోత్కూరు గ్రామానికి చెందిన వెంకటయ్య (40)గా గుర్తించారు. ఈ సమాచారాన్ని అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని జెసిబితో పెంకుల లోన ఉన్న శవాన్ని బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. టౌన్ సిఐ సంతోష్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఇదిలా ఉండగా ఈ భవన నిర్మాణం కు సంబంధించి కొన్ని అంతస్తులకు ఎలాంటి అనుమతులు లేవని తెలుస్తుంది. భవన యజమాని ఎంగిలి మెతుకులు అశా పడి మున్సిపల్ అధికారులూ వ్యవహరించడంతో పై స్లాబ్ నాసిరకంగా నిర్మాణం కావడంతో ఈ ఘోరం జరిగిపోయిందని పలువురు అంటున్నారు. మున్సిపల్ అధికారులపై, భవన నిర్మాణ యజమాని పై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు 10 వరకు గడువు పెంపు



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మే08): పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు మే 10 వరకు గడువును పొడిగించడం జరిగిందని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటు ప్రక్రియ మే 8 తేది వరకు ముగుస్తున్నందున, రాష్ట్ర ఎన్నికల కమిషన్ రెండు రోజుల పాటు సమయం పొడిగిస్తూ మే 10 వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సదవకాశాన్ని పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు.

# ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్

## ఓటింగ్ సౌకర్యం పొడిగింపు

● మే 10 వరకు ప్రభుత్వ పాఠశాల
నెం.1 సాయిపూర్, తాండూర్ యందు అవకాశం
● సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ ఎం. శ్రీనివాసరావు




తాండూరు మేజర్‌న్యూస్ (మే 08): పార్లమెంటు ఎన్నికలలో ఫారం - 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం నేటితో ముగిసినందున, ఎలక్షన్ కమిషన్ ఇట్టి తేదీని మరో రెండు రోజులు అనగా మే 10 వరకు పొడిగించడమైనదని సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ ఎం. శ్రీనివాస్ రావు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ -1 తాండూర్ యందు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రం యందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సీసీ కెమెరాలు పోలింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో 4 పోలింగ్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయన్నారు.

# మే 9 నుంచి ఇంటర్ మొదటి విడత అడ్మిషన్లు ప్రారంభం

★జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఎస్. శంకర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మే08): ఇంటర్మీడియట్ మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియ మే 9 నుండి ప్రారంభమవుతున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఎస్. శంకర్ తెలిపారు. తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు 2024-25 విద్యా సంవత్సరానికి సంబందించి అడ్మిషన్ల షెడ్యూల్ ను విడుదల చేయడం జరిగిందన్నారు. అదే విధంగా జూన్ 1 నుండి తరగతులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు, వారి తల్లి దండ్రులు గమనించాలని ఇంటర్మీడియట్ అడ్మిషన్లు పొందేందుకు సంబంధిత ధ్రువపత్రాలు సిద్ధం చేసుకుని అడ్మిషన్ లు పొందాల్సిందిగా ఆయన తెలిపారు.

# జల్ పల్లి బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్

## కెఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినమాజీ వార్డు సభ్యురాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 08):పార్లమెంట్ ఎన్నికలవేళ జల్ పల్లి బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది.కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరిన జల్ పల్లి బిఆర్ఎస్ మాజీ వార్డు సభ్యురాలు.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ మాజీ వార్డు సభ్యురాలు కరుణమ్మ తో సహా 50 మంది మహిళలు మంగళవారం రాత్రి జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్,18వ వార్డు కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు కేఎల్ఆర్.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు.కాంగ్రెస్ తోనే ప్రజలకు మేలు జరుగుతుందని గ్రహించే పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ లో చేరిన వారికి పార్టీ అండగా ఉంటుందని,అలాగే రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మస్నా రవికుమార్,నవీన్ గౌడ్, మహిళలు భారతి,జయ శ్రీ, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యం జల్ పల్లి ఎంఐఎం నేతలు

## కాంగ్రెస్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 08): కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేయాలని జల్ పల్లి మజ్లిస్ పార్టీ ఇంచార్జ్ అహ్మద్ సాధి అన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి విజయానికి మజ్లిస్ పార్టీ పూర్తి మద్దత్తు ఇస్తుందని జల్ పల్లి మజ్లిస్ పార్టీ ఇంచార్జ్ అహ్మద్ సాది, మాజీ మండల ఉపాధ్యక్షుడు ఓమర్ బామ్ లు తెలిపారు.జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బిస్మిల్లా కాలనీ,వాదీ ఏ సాలెహిన్ లలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఎంఐఎం నేతలు మాట్లాడుతూ.లోక్ సభ ఎన్నికలలో జల్ పల్లి మున్సిపాలిటీలో మజ్లిస్ పార్టీ పోలింగ్ శాతం పెంచి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ సాధిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మజ్లిస్ పార్టీ కౌన్సిలర్లు సయ్యద్ యాహియా,మొహమ్మద్ అలీమ్,కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్ గాలిబ్,నాయకులు మొహమ్మద్ గౌస్,మన్సుర్ బామ్, జుబెర్, సర్వర్, మసి, జిషాన్,తదితరులు పాల్గొన్నారు.

# సబితమ్మ చేసిన అభివృద్దే బిఆర్ఎస్ గెలుపు

## ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ నేతలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 08):మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధిని చూసే ప్రజలు బిఆర్ఎస్ కు ఓటు వేస్తారని అన్నారు జల్ పల్లి యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల అర్జున్, నవపేట్ ఆంజనేయులు.లోక్ సభ ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం బుధవారం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ. మహేశ్వరం నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్దే చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీకి గెలుపుకు నాంది అని అన్నారు.బిజెపి,కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన చేవెళ్లలో మళ్లీ రాబోయేది బిఆర్ఎస్ పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు.ప్రజలు బిజెపి,కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని,బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు,మహిళలు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో ఈటెల వైపే ఓటర్ల మొగ్గు...!



పట్నం సునీత రెడ్డి



రాగిడి.లక్ష్మా రెడ్డి



ఈటెల రాజేందర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 08)ః పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయం రసవత్తరంగా మారింది.. ముఖ్యంగా, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ నియోజకవర్గం దేశంలోనే అతి పెద్దది కావడంతో అందరి దృష్టి ఈ నియోజక వర్గం పైనే ఉంది.ఇక్కడి నుంచి గత ఎన్నికల్లో ఎంపీగా గెలిచిన రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి కావటంతో రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో, ఇక్కడి నుంచి ఈటల రాజేందర్ బిజెపి నుంచి పోటీ పడుతుండటంతో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇక్కడ గెలుపు ఎవరిది అనేదానిపై తీవ్ర చర్చ సాగుతోంది. ఈ క్రమంలో తాజాగా పీపుల్స్ పల్స్, 26 స్ట్రాటజీస్ లాంటి సంస్థలు సర్వేలు నిర్వహించాయి. ఈ ఎన్నికల్లో ఇక్కడ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ బంపర్ మెజార్టీతో గెలవబోతున్నట్లు వెల్లడించాయి. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో బీజేపీ 46.79 శాతం ఓటును దక్కించుకోబోతున్నదని ఈ సర్వే లు చెపుతున్నాయి. అలాగే, కాంగ్రెస్ పార్టీ 26.76 శాతం, బీఆర్ఎస్ 19.98 శాతం, ఇతరులు 6.48 శాతాన్ని దక్కించుకునే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ చేపట్టిన ట్రాకింగ్ పోల్ వెల్లడించాయి.

**అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ కమలం ఆధిపత్యమే..!**

మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 1,729 శాంపిల్స్ సేకరించామని, అందులో ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను పరిగణనలోకి తీసుకున్నట్లు 26 స్ట్రాటజీస్ సర్వే సంస్థ వెల్లడించింది. ఈ సర్వేలో ఈటల రాజేందర్‌కే ఓటర్లు మొగ్గు చూపుతున్నట్లు అది తేలింది. మొత్తంగా ఈటలకు 61.1 శాతం, కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికి 24.6 శాతం, బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి 13.1 శాతం మంది ఓటర్లు మద్దతుగా నిలిచినట్టు తేల్చింది. ఇక నోటా, ఎటువంటి స్పందన తెలుపని వారు 1.2 శాతం మంది ఉన్నట్లు తేలింది. అభివృద్ధి అంశాన్ని ఆధారంగా ఓటు వేస్తామని 42 శాతం, పార్టీని చూసి ఓటు వేస్తామని 34 శాతం, ప్రధాని అభ్యర్థిని చూసి వి వేస్తామని 20.9 శాతం, ఇతర కారణాలతో 1.9 శాతం మంది తమ ఓటు వేయబోతున్నట్లు వెల్లడించారు. ఇక 63 శాతం మంది పురుష ఓటర్లు, 54 శాతం మంది మహిళా ఓటర్లు ఈటల రాజేందర్‌కు అనుకూలంగా ఉన్నట్లు తేలింది.

**బీసీలు ఎవరి వైపు..?**

కులాల వారీగా అభ్యర్థులకు పోలయ్యే ఓటు శాతం పరిశీలిస్తే మెజార్టీ బీసీ ఓటర్లు ఈటల రాజేందర్ వైపు మొగ్గు చూపుతున్నట్టు 26 స్ట్రాటజీస్ సర్వేలో వెల్లడైంది. 65 శాతం బీసీలు, 59 శాతం ఓసీలు, 36 శాతం ఎస్సీలు, 44 శాతం ఎస్టీ ఓటర్లతో పాటు ఇతరుల్లోని 71 శాతం మంది ఓటర్లు కూడా ఈటల పట్ల సానుకూలంగా ఉన్నట్లు ఈ సర్వే అంచనా వేసింది. అలాగే, 72 మంది శాతం కార్మికులు, 67 శాతం రైతులు, 64 శాతం ఉద్యోగులు, 85 శాతం మంది వ్యాపారవేత్తలు, 52 శాతం మంది గృహిణులు, 58 శాతం మంది డ్రైవర్లు, 32 శాతం విద్యార్థులు ఈటల వైపు మొగ్గు చూపుతున్నట్టు లెక్కకట్టారు.

**కాంగ్రెస్‌కు బిగ్ షాక్..!**

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరి మల్కాజిగిరి టికెట్ సాధించుకున్న పట్నం సునీతా మహేందర్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో గట్టి షాక్ తగలబోతున్నట్లు పీపుల్స్ పల్స్ సర్వే తేల్చింది. స్వయంగా సీఎం రేవంత్ ప్రాతినిధ్యం వహించిన ఈ స్థానం నుంచి బరిలో నిలిచిన సునితా రెడ్డి రెండో స్థానానికే పరిమితం కాబోతున్నట్టు ఈ సర్వే సారాంశం.

**మాజీ మంత్రి సెగ్మెంట్ లోనూ బీజేపీ దే హవా:**

మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకున్న విషయం తెలిసిందే. అయితే పార్లమెంట్ ఎన్నికల వరకు వచ్చే సరికి మాత్రం పరిస్థితులు తారుమారు అయ్యేలా కనబడుతున్నాయి. ఏడింటికి ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో బీఆర్ఎస్ వెనుకబడిపోయినట్లు, అందులో ప్రధానంగా ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మేడ్చల్ అసెంబ్లీ నియోజక వర్గంలోనూ బి.ఆర్.ఎస్ థర్డ్ ప్లేస్‌కు పరిమితం కాబోతున్నదని పీపుల్స్ పల్స్ సర్వే తేల్చింది.

**కూకట్‌పల్లి...లో**

పీపుల్స్ పల్స్, 26 స్ట్రాటజీస్ బీజేపీ 42.39 శాతం, 56.9 శాతంకాంగ్రెస్ 30.19శాతం, 25.7శాతంబీఆర్ఎస్ 20.15శాతం, 17.4శాతం,ఇతరులు : 7.27శాతం పొందనున్నటు తేల్చింది.

**ఎల్బీనగర్‌లో**

పీపుల్స్ పల్స్,26 స్ట్రాటజీస్‌బీజేపీ 50.88శాతం, 44.9శాతం,కాంగ్రెస్ 25.26శాతం, 30.8శాతం,బీఆర్ఎస్ 17.77శాతం, 23.1శాతం,ఇతరులు 6.08 శాతం ఓట్లు సాధించనున్నట్టు తెలిపాయి.

**మల్కాజిగిరిలో**

పీపుల్స్ పల్స్, 26 స్ట్రాటజీస్‌బీజేపీ 49.89శాతం, 65.2శాతం,కాంగ్రెస్ 25.35శాతం, 26.7 శాతం, బీఆర్ఎస్ 18.40శాతం, 5.3శాతం,ఇతరులు 6.27శాతం ఓట్లు పొందనున్నట్టు తేల్చారు.

**మేడ్చల్‌లో**

పీపుల్స్ పల్స్, 26 స్ట్రాటజీస్ లు – బీజేపీ 48.28శాతం, 70.1శాతం, కాంగ్రెస్ 25.90శాతం, 18.5శాతం, బీఆర్ఎస్ 19.84శాతం, 9.9శాతం , ఇతరులు 5.98శాతం పొందనున్నారు.

**కుత్బుల్లాపూర్‌లో**

పీపుల్స్ పల్స్, 26 స్ట్రాటజీస్‌బీజేపీ 42.01శాతం, 62స్థాతం, కాంగ్రెస్ 29.42శాతం, 20.1శాతం ,బీఆర్ఎస్ 21.43శాతం, 17.3 శాతం ,ఇతరులు 7.13 శాతం పిందనున్నట్టు వెల్లడించారు.

**కంటోన్మెంట్‌లో**

పీపుల్స్ పల్స్, 26 స్ట్రాటజీస్‌బీజేపీ 51.64శాతం, 61.9శాతం,కాంగ్రెస్ 22.41శాతం, 23.8శాతం, బీఆర్ఎస్ 19.49శాతం, 14.3శాతం,ఇతరులు 6.46నిశాతం.

**ఉప్పల్‌లో...**

పీపుల్స్ పల్స్, 26 స్ట్రాటజీస్‌బీజేపీ 48.33శాతం, 47.7శాతం, కాంగ్రెస్ 25.14శాతం, 33శాతం,బీఆర్ఎస్ 20.82శాతం, 19.3శాతం, ఇతరులు 5.71శాతం ఓట్లు పొందనున్నట్టూ ఈ సర్వేలు తేల్చాయి.

# చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించుకుందాం

## • చేవెళ్ల పార్లమెంట్ కోఆర్డినేటర్ వడ్ల నందు

కోటపల్లి,మేజర్‌న్యూస్( మే 08): చేవెళ్ల పార్లమెంటు ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని పార్లమెంటు కోఆర్డినేటర్ వడ్ల నందు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బుధవారం కోటపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ యాదవ్ తదితరులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో తప్పుడు పథకాల పేర్లతో నమ్మించి ఓట్లు వేసుకొని నిండ ముంచారని గుర్తు చేశారు. నేడు స్వచ్ఛమైన పాలన కావాలంటే చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ మూడో మారు ముచ్చటగా ప్రధానమంత్రి కావడం ఖాయమని అన్నారు. చేవెళ్ల అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపిస్తే మన ప్రాంతం మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమేష్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ యాదవ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు విశ్వజిత్ రెడ్డి, సీనియర్ నాయకులు పతంగిపాండు, టి.రాజు, తుమ్మలి రాజు, శివకుమార్, రావిరాల రవి తదితరులు పాల్గొన్నారు.



కోటపల్లి మండల కేంద్రంలో ప్రచారంలో మాట్లాడుతున్న వడ్ల నందు.

# కాంగ్రెస్ గెలుపుకు సమిష్టిగా కృషి చేస్తూన్నాము

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రాములుయాదవ్.



మర్పల్లి మేజర్‌న్యూస్ (మే08)సార్వత్రిక ఎన్నికలలో భాగంగా స్పీకర్ జి,ప్రసాద్‌కుమార్ ఆదేశానుసారం మర్పల్లి మండలంలోని కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సమిష్టి కృషితో చేవేళ్ళ ఎంపి అభ్యర్థి జి.రంజిత్‌రెడ్డి గెలుపుకు కృషి చేస్తూన్నామనీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రాములుయాదవ్ పేర్కోన్నారు.మర్పల్లి మండల కేంధ్రంలో ఆయన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో ఇంటింటి ప్రచారాన్ని బుధవారం చేశారు. ఈసందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో .జరిగిన మార్పు నేడు దేశ వ్యాప్తంగా వచ్చిందనీ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్తులు ఎక్కడ వెళ్ళిన గెలుపు గ్రాప్‌లో ఉన్నారనీ మర్పల్లి మండలం మళ్లి కంచకోటగా మారుస్తామనీ ఆయనధీమా వ్యక్తం చేశారు.మండలంలోని ఏ గ్రామానికి ఎళ్ళిన ప్రజలు అధిక సంఖ్యలోహాజరై బ్రహ్మారథం పడుతతున్నారనీ ఆయన పేర్కోన్నారు. ఆరుగ్యారంటీలకు ప్రజలు ఆకర్శితులు అవుతున్నారనీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటతప్పదనీ ప్రజల అభివృద్దే కాంగ్రెస్ ధ్యేయమనీ ఆయన తెలిపారు.ఆగష్టులో 2 లక్షల రుణమాఫీ చేస్తుందనీ రైతులెవ్వరు రుణాల పట్ల దిగులుచెందకూడదనీ ఆయన తెలిపారు.ఫస్సీ,పాండు శేఖర్,మధుసూదన్ రెడ్డిసర్వేశ్వర్,బూచన్‌పల్లి చంద్రన్న తదితరులు పాల్గోన్నారు.

# బిజేపిలోకి నాగారం రజక సేవాసంఘం

## పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఈటెల రాజేందర్



ఈటెల సమక్ష్యంలో బాజాపాలో చేరుతున్న నాగారం రజక సంఘం సభ్యులు.

కీసర,మేజర్‌న్యూస్ః నాగారం మున్సిపల్‌కు చెందిన అన్నంరాజు రజక సేవా సంఘం చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అద్వర్యంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిజేపి అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్ష్యంలో కమలం పార్టీలో చేరారు. రజక సంఘం అధ్యక్షులు అన్నంరాజు మహేశ్, ప్రధాన కార్యదర్శి అన్నంరాజు రవికుమార్, కోశాధికారి అన్నంరాజు గణేష్, సభ్యులు అన్నంరాజు రాములు, న ర్సింహ్మా, వెంకటేశ్, హరిబాబు, కృష్ణ, సునీల్, రఘు, శ్యాంలతో పాటు పలువురు పార్టీ కండువ కప్పుకున్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన

## మాజీ సర్పంచ్ శిరీష రమేష్



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మే 08)ః
మండల కేంద్రంలోని ఎండి సలీం కిరాణం షాప్ షార్ట్ సర్క్యూట్ తో షాప్ దగ్ధమైంది దాదాపు 4 లక్షల పైగా ఆర్థిక నష్టం జరగడంతో మానవత దృక్పథంతో దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ శిరీష రమేష్ బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ తన వంతు సొంత డబ్బులు 10,000 రూపాయలు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి, నరోత్తం రెడ్డి, పిఎసీఎస్ వైస్ ప్రెసిడెంట్ మల్కరాజ్ ముదిరాజ్, మండల అధ్యక్షుడు తోక ఆశప్ప, తోక కిష్టప్ప, బిజ్జారం రాములు, ఐ దస్తప్ప, ఓలిగిరి చెన్నప్ప, ఐలపు దస్తప్ప, గడ్డమీది సాయిలు, యాలాలి గోపాల్, తాలూకా యూత్ వైస్ ప్రెసిడెంట్ దుద్దని బాలరాజ్, కొడవటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

## బీజేఎంసీ బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 08) : ప్రజలు కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్ముతున్నారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పాటీ బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ అన్నారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలోని పలు బస్తీల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెస్టండ్ కాలనీ అధ్యక్షులు శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయం

## మన్నె వాసవి నవీన్‌కుమార్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 08) : చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకేనని మాజీ వార్డు సభ్యులు మన్నె వాసవి నవీన్‌కుమార్ అన్నారు. బుధవారం చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 18 వ వార్డు కిస్మత్‌పూర్‌లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నప్పుడు ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని, ఈ ఎన్నికల్లో ఎంపీగా రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాబురెడ్డి, సదానంద్, మన్నె మోహన్, నిరంజన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం ఢిల్లీలో కోట్లాడేది కేసీఆరే

## –బీఆర్ఎస్ పార్టీ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 08):తెలంగాణ కోసం ఢిల్లీలో కోట్లాడేది కేసీఆరే అని మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు శేరి శివారెడ్డి అన్నారు. మండల పరిధిలోని అంతారం, హస్తేపూర్, నవులాయపల్లి, వెంకన్నగూడ, మల్కాపూర్ గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ తరపున భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిస్తేనే ఢిల్లీలో తెలంగాణ అభివృద్ధి కోసం పోరాడుతారన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే ఇచ్చిన హామీలు అమలవుతాయన్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ గిరిధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కృష్ణ, వెంకటేశ్, మహేష్, నాయకులు చందు, మాల సత్తయ్య, బ్యాగరి నర్సింలు, మద్దెల చింటు, శేరి రాజు, మహేందర్, రాంప్రసాద్, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

# నల్లజెర్వులో ముమ్మరంగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 08): మాడ్గుల మండలం నల్లజెర్వు గ్రామంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు వడ్డెపల్లి నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్ధతుగా ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక నాయకులతో కలిసి నవీన్‌గౌడ్ ఇంటింటికి తిరిగి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలుచేసే సంక్షేమ పథకాలతో పాటు తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ఈనెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో ప్రజలంతా కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , గ్రామస్థులు పాల్గొన్నారు.

# వాకర్స్‌తో కె.వి.ఆర్, అందెల ఉదయం నడక

## ★సంపూర్ణ మద్దతు తెలియజేసిన పాదచారులు



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 08): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనీ సిరిపురం యాదయ్య క్రీడా ప్రాంగణంలో ఉదయం వాకర్స్ ను కలిసి వారితో కాసేపు ప్రత్యేకంగా మాట్లాడిన చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ దావత్ ఖాన్ గూడ సిరిపురం క్రీడా ప్రాంగణంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో క్రీడా ప్రాంగణంలో ఉదయం వాకర్సును కలిసి వారితో కాసేపు ప్రత్యేకంగా చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ ముచ్చటించారు. ఈ సందర్భంగా చిన్నారులు మరియు క్రీడాకారులతో కలిసి ఆటలు ఆడారు అనంతరం బాలాపూర్ నక్షత్ర కాలనీలోని పలువురు ఉన్నత ఉద్యోగులను కలిసి కె.వి.ఆర్ కు ఓటు వేసి గెలిపించాలని అందెల కోరారు. 13వ తేదీలో జరిగే ఓటింగ్లో అందరూ పాల్గొని కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. వాకర్స్ సంపూర్ణ మద్దతు తెలిపినారు.

# ప్రజలు కాంగ్రెస్ పార్టీని స్వచ్ఛందంగా కోరుకుంటున్నారు

## బీజేఎంసీ కార్పొరేటర్ షాపురం శ్రీనాథ్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 08) : చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ ఓటు వేసి సహకరించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ 5 వ వార్డు కార్పొరేటర్ షాపురం శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలోని కపిలానగర్‌లో ఇంటింటికి తిరిగి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని స్వచ్ఛందంగా కోరుకుంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీలను ప్రజలు ఆదరించడం కష్టమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మనీష్‌గౌడ్, లక్ష్మణ్, గణేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో ఆగమానం ..

★ గాలి దుమారం వర్షంతో చేతికొచ్చిన పంటలన్ని నేలపాలు

★ నేలరాలిన మామిడికాయలు ★ ఆందోళనలో రైతులు

★ నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని నేతల భరోసా





మంచాల, మేజర్ న్యూస్ (మే 08) : మండల వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం అకాల వర్షం కురిసింది. భారీ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. మండలంలోని పలు గ్రామాల్లో మామిడి తోటలు, బొప్పాయి తోటల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. పలుచోట్ల కోతకొచ్చిన వరి పంట సైతం ఈదురుగాలులకు నేలకొరిగింది. భారీ ఈదురుగాలులకు కొంతసేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్దన్ రెడ్డి ఆరుట్ల, చెన్నారెడ్డి గూడ, బండలేమూర్ గ్రామాల రైతుల పొలాల వద్దకు వెళ్లి పంటలను పరిశీలించారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. చెన్నారెడ్డి గూడ గ్రామానికి చెందిన రైతు ఎర్రమోని మహేష్ ఫౌల్టీఫామ్ పైకప్పు ధ్వంసం అయ్యింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బహదూర్ రూ. 5వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వమే తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# కారు గుర్తుకు ఓటు వేయండి

★ కాసాని జ్ఞానేశ్వర్ విజయ్ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

★ బడంగ్పేట్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( మే 08): కారు గుర్తుకు ఓటు వేయండి కాసాని జ్ఞానేశ్వర్ విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని బడంగ్పేట్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి ఇంటింటి ప్రచారం కొనసాగించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల లోక్సభ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం 26వ డివిజన్ గుర్రం గూడ ఫేస్ ఒకటి రెండు మూడు, టెలికాం కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు. కెసిఆర్ సంక్షేమ పథకాలు గురించి సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి ప్రజలకు విసిదీకరించారు. ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ విజయం సాధించడం అభినందనీయం

★బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్



బాలాపూర్ మేజర్ న్యూస్ (మే 08): ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపిన కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్.బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు 2024సం..లో పేదరికం చదువుకు అడ్డు కాదని నిరూపించడం పట్ల హార్దిక శుభాకాంక్షలు అందజేస్తున్నట్టు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్ పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలలో ఫీజులు కట్టలేని వారు తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో పంపించాలని పేదరికం జయించాలని, విజయం మిమ్మలను సాధిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా బడంగ్పేట్ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రణవి (9.5) సుమతి(9.2) నాదర్గుల్ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు వైశలి (9.2) గాయత్రి (9.2) కీర్తన (9.0) బాలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు భీమేష్, మానస, రష్మిత ముగ్గురికి ఒకే ర్యాంకు (8.8) మంచిర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు ఇబ్రహీం శేఖర్ తెలిపారు. ప్రైవేటు పాఠశాల వారు అడ్వర్టైజ్మెంట్ కొరకు వారి స్కూలు ప్రచారించుకుంటారు.పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రచారించడం జరిగిందన్నారు.

# విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (మే 06) : ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్‌మెట్‌కు చెందిన షేక్ పర్వేజ్ (40)కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. హైవే సమీపంలోని హనుమాన్ దాబా వద్ద చిన్న పంచర్ షాపు పెట్టుకొని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మంగళవారం రాత్రి 10 గంటకు షాపు మూసివేసి ఇంటికి వెళ్లే సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై తీవ్ర గాయాలతో అక్కడికి అక్కడే మృతి చెందాడు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించండి

## రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న గడ్డం ప్రసాద్ కుమార్.

వికారాబాద్,మేజర్‌న్యూస్(మే08):అసెంబ్లీ ఎన్నికల్లో తనను దీవించి ఆశీర్వదించినట్టుగా 13వ తేదీన జరిగే లోక్ సభ ఎన్నికల్లో గడ్డం రంజిత్ రెడ్డిని కూడా దీవించి ఆశీర్వదించాలని వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుడు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వికారాబాద్ మండలంలోని మైలార్ దేవరంపల్లి గ్రామంలో నిర్వహించిన రోడ్ షో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ....ఎలక్షన్ కోడ్ అనంతరం మైలార్ దేవరంపల్లి గ్రామంలో సిసి రోడ్ల కోసం రూ.2 కోట్ల రూపాయలు మంజూరుకై కృషి చేస్తానని, గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామానికి చెరువు తీసుకువచ్చే కార్యక్రమం చేస్తానని, చుట్టుపక్కల గ్రామాలన్నింటికి ఉపయోగపడేలా మైలార్‌దేవరంపల్లిలో గ్రామీణ బ్యాంక్, పీహెచ్‌సి సెంటర్ ను తీసుకువస్తానని అన్నారు. మన ఊరు నియోజకవర్గం ఇంకా అభివృద్ధి చెందాలంటే ఈనెల 13న జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, ఎల్లారెడ్డి, సామల కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు
- పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర శివకుమార్ గౌడ్



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 08)ః సమగ్ర అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యం అని పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ అన్నారు. ఈ మేరకు బుధవారం పలు కాలనీల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారని తెలిపారు.త్వరలో జరగబోయే మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించుకుని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి చెందాలంటే సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యమవుతుందని, మూసి ప్రక్షాళన పనులు ప్రారంభమైతే పీర్జాదిగూడ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని,త్వరలోనే సీఎం ని కలిసి పీర్జాదిగూడ నగరంలో నిలిచిపోయిన ఎస్ ఎన్ డి పి ప్రాజెక్టు పనులు, పీర్జాదిగూడ కమాన్ రోడ్డు, విస్తరణ పనులు, పలు కాలనీలలో భూగర్భ డ్రైనేజీలు, సిసి రోడ్లు, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించే విధంగా వినతిపత్రం అందిస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన పలు కాలనీల వారు బాలాజీ నగర్, ఆదర్శనగర్, వెంకట సాయి నగర్, ఆర్టీసీ కాలనీ, భవాని నగర్, మా భవాని కాలనీ, మారుతి నగర్ కాలనీ, వినాయక నగర్ కాలనీ, రోవా కాలనీ, హనుమాన్ నగర్ కాలనీ, లేక్ వ్యూ కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు నాగేశ్వర్ రెడ్డి, సందీప్ రెడ్డి, రాజ్ కుమార్, సంగమేశ్వర్ రెడ్డి, సంపత్, ప్రసాద్ నాయుడు, బిట్టు, ప్రేమ్ రాజ్, నరేష్, యాదగిరి, కృష్ణ, కైలాష్ రాధాకృష్ణ, జయరాం, అరుణ్ రెడ్డి, శ్రీనివాస్, లెనిన్ కుమార్, చారి, తదితరులు పాల్గొన్నారు.

# తండ్రిని కొట్టి అవమాన పరిచాడని కాంగ్రెస్ నాయకుడిపై దాడి

## – నలుగురిపై కేసు నమోదు

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మే 08) : తండ్రిని కొట్టి అవమానపరిచాడనే కక్షతో ఓ కాంగ్రెస్ నాయకుడిపై దాడి గాయపర్చిన ఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీసు స్టేషన్ పరిధి అన్నోజిగూడలో జరిగింది. పోచారం ఐటీసీ ఇన్స్పెక్టర్ రాజు తెలిపిన ప్రకారం అన్నోజిగూడకు చెందిన సీనియర కాంగ్రెస్ నాయకుడు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డిపై సోమవారం రాత్రి అదే గ్రామానికి చెందిన కొంతం శంకర్ రెడ్డి, కిరణ్ రెడ్డి, వినయ్ రెడ్డి, నాగరాజు రెడ్డిలు దాడి చేసి గాయపర్చినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

**నాన్నను అవమాన పరిచినందుననే దాడి**

ఈ నెల 2న అన్నోజిగూడ లోని ఎస్.బీ.ఆర్ గార్డెన్‌లో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కొంతం శంకర్ రెడ్డిని సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆకారణంగా అవమానపరిచి దాడికి పాల్పడ్డాడని, తండ్రిపై జరిగిన దాడికి కక్ష గట్టిన ఆయన కుమారులు కిరణ్ రెడ్డి, వినయ్ రెడ్డిలు సోమవారం సాయంత్రం స్థానిక డీమార్ట్ సమీపంలో ఎదురుపడగా నాన్నను ఎందుకు కొట్టావని అడుగగా అడిగితే మిమ్మల్ని కూడ కొడతానని హెచ్చరించటంతో దాడికి దిగినట్లు చెప్పారు.



దాడికి గురైన కాంగ్రెస్ నాయకుడు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి(ఫైల్ ఫోటో).

## ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 8): మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. బుధవారం కొడంగల్ మండలంలోని పెద్దనందిగావు గ్రామంలో మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల గురించి ఉపాధిహామీ కూలీలకు వివరించారు. కాంగ్రెస్‌తోనే అన్నీ వర్గాల అభ్యున్నతి సాధ్యపడుతుందని తెలిపారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణరెడ్డి, క్రిష్ణ, భీమప్ప, ఎండీ.ఆరీఫ్, లింగం చంద్రప్ప, చెన్‌బస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 8): కొడంగల్ మండలంలోని పెద్దనందిగామ మాజీ సర్పంచ్ పెంటమ్మ, కుమారుడు సుధాకర్ ఆధ్వర్యంలో 50 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేరగా కండువాలతో తిరుపతిరెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, లింగం చంద్రప్ప, సత్యనారాయణరెడ్డి, ఎండీ.ఆరీఫ్, క్రిష్ణ, భీమప్ప, చెన్‌బస్‌కుమార్, దస్తప్ప, బాబన్న, వెంకటమ్మ, మౌలాలి, పాష, వెంకటయ్య, సాయప్ప, కుర్వ నరేశ్, మదరప్ప తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మర్పల్లి బిఆర్ఎస్ నాయకులు



కాంగ్రెస్ పార్టీ లో చేరిన బిఆరెస్ నాయకులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(మే08) :
వికారాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కొండల్ రెడ్డి, మర్పల్లి మండలం సీనియర్ నాయకులు సుభాష్ యాదవ్ ల ఆధ్వర్యంలో కల్కోడ గ్రామం పాక్స్ సొసైటీ డైరెక్టర్ జగదీష్ వారి అనుచరులు, దమస్తాపూర్ బిఆర్ఎస్ విలేజ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి, వార్డు మెంబర్లు కృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి పెంటయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఖలీల్, బిల్కల్ గ్రామ వార్డు మెంబర్ మధు, కటిస్టెంట్ సర్పంచ్ అభ్యర్థి ప్రమోద్, బిఆర్ఎస్ మాజీ విలేజ్ ప్రెసిడెంట్ శంకర్, యూత్ ప్రెసిడెంట్ రామకృష్ణలు వారితోపాటు 150 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీని వీడి వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుడు గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

## యూత్ అధ్యక్షుడు పైళ్ల ప్రభాకర్ రెడ్డి



ఇంటింటికి ప్రచారం చేస్తున్న నాయకులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 08)ః బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని యువజన నాయకుడు పైళ్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 22 డివిజన్ పరిధిలో మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తానన్న హామీలు ఒకటి సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేస్తే నట్టేట ముంచుతారని తెలిపారు. రాష్ట్రానికి ఇప్పటివరకు కేంద్రం లోని బీజేపీ చేసింది ఏమీ లేదని విమర్శించారు. రాష్ట్రంలోని గ్రామాలు, పల్లెలు, పట్టణాలు బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ సారాధ్యంలోనే అభివృద్ధి చెందాయని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపిస్తే మల్కాజ్గిరి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోరంజన్ రెడ్డి, సాయి, మహేందర్,వెంకట్ రెడ్డి సతీష్, సంపత్, గౌతమ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చిరెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 08)ఃచేవెళ్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు బచ్చిరెడ్డి అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో ఉపాధి హామీకులతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో రబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. కాంగ్రెస్ తోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. గడచిన తొమ్మిది సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ చేసింది ఏమీ లేదని చెప్పారు. రాష్ట్రంలో ఆరు గారెంటీ పథకాలతో కాంగ్రెస్ ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుస్తుందని చెప్పారు. ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు భరత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, అంబయ్య, దామోదర్, కొండ వెంకటేష్, మాసయ్య, మిద్దె రామకృష్ణ, లేగల బాలయ్య, తదితరులు ఉన్నారు.

# రంజిత్‌రెడ్డితోనే చేవెళ్ల ప్రాంతం అభివృద్ధి : కాంగ్రెస్ పార్టీ నాయకులు





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 08):చేవెళ్ల ప్రాంతాభివృద్ధి గడ్డం రంజిత్‌రెడ్డితోనే సాధ్యమని జడ్పీటీసీ మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బందారి ఆగిరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి, దర్మసాగర్ గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి తరపున ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధికి మారుపేరు అని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన అందుబాటులోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన 100లోనే ఇచ్చిన హామీలను నేరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. పేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. ఈకార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, మండల మహిళా అధ్యక్షుడు దేవర సమత, ప్రధాన కార్యదర్శి గోనె సరిత, చేవెళ్ల సర్పంచ్ బందారి శైలజాఆగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, ముడిమ్యాల సోసైటి వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, ఎంపీటీసీ గుండాల రాములు, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్, మాజీ సర్పంచులు బీమయ్య, పాండుగౌడ్, నాయకులు కృష్ణారెడ్డి, పాండు, అంజిరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# మట్టిలో మాణిక్యం చిన్నారి జర్పుల భువనశ్రీ

★ఖేల్ ఇండియా క్రీడల్లో 2 గోల్డ్‌మెడల్ మెడల్స్, 1 సిల్వర్ మెడల్ సాధించిన జర్పుల భువనశ్రీ



కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 08): గ్రామీణ ప్రాంత యువతి యువకులకు ప్రతిభకు కొదవలేదు ప్రోత్సాహం అందిస్తే శిఖరాన్నికూడా అదిగమిస్తారు. చదవులోనే కాదు, క్రీడల్లో రాణిస్తానని నిరూపించింది చిన్నారి భవనశ్రీ. కందుకూరు మండలం సార్లరావులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జర్పుల రజితప్రవీణ్ నాయక్ కూమార్తె భువన శ్రీ తెలంగాణ స్టేట్ లెవల్ కిక్‌బాక్సింగ్‌లో రెండు బంగారు పథకాలు, 1 వెండి పథకం సాధించింది. దీనితో పూణేలో జరిగే జాతీయ క్రీడలకు అర్హత సాధించినట్లు తండ్రి ప్రవీణ్ నాయక్ తెలిపారు. ఈసందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ... ప్రతిభ ప్రతి ఒక్కరిలో ఉంటుందని, వారికి ఇష్టమైన రంగంలో ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్‌లో మంచి క్రీడాకారులుగా తయారు అవుతారని అన్నారు. చిన్నారి కిక్ బాక్సింగ్‌లో ప్రతిభ చూపించడం సంతోషంగా ఉందన్నారు.

# బీజేపీలోకి భారీగా వలసలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 08): పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది బీజేపీలో భారీగా చేరుతున్నారు. కేంద్రంలో బలమైన నాయకత్వం ప్రధాన మంత్రి నరేంద్రమోడి నాయకత్వం చూసి కమలంవైపు చూస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. బుధవారం కందుకూరు మండలం నేదునూర్ గ్రామం నుండి బీఆర్ఎస్ నాయకులు బీజేపీ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి కాషాయ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ భవిషత్, భద్రత మోడి ద్వారానే సురక్షితంగా ఉంటుంద ని అన్నారు. మన ప్రాంతం అభివృద్ధి సాధించాలంటే బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రంలో కందుకూరు మండల నాయకులు మంద పాండు, బాలరాజ్ యాదవ్, రవీందర్ గౌడ్, సోమరాజు వెంకటేష్, గంగుల వెంకట్‌రెడ్డి, యాదగిరి, కృష్ణారెడ్డి, శ్రీశైలం, మైసయ్య, పార్టీలో చేరిన వారు రవీందర్ గౌడ్, శవరాజ్ గౌడ్, అంజిరెడ్డి తదితరులు కాషాయ కండువా కప్పుకున్నారు.

## బీజేఎంసీలో ప్రచారం చేసిన తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి : సంస్థ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 08) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎటు చూసినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం ఆయన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని యాదవ మిత్ర కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల అమలుతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. గత బీఆర్ఎస్, కేంద్రంలోని బీజేపీలు ప్రజలను ఓట్ల కోసమే నమ్మించి గొంతు కోస్తున్నారని గుర్తించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని ప్రజలు తెలుపుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ మాజీ సర్పంచ్ గంగాని హరికృష్ణ, కో ఆప్షన్ సభ్యులు వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండా విజయానికి సంగీతారెడ్డి ముమ్మర ప్రచారం

–మోడీ, కొండా ఇద్దరు ప్రజానాయకులే –కొండా సతీమణి కొండా సంగీతారెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 08):భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంతో ఆయన సతీమణి కొండా సంగీతారెడ్డి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్ మండలంలో చిల్కూరి బాలాజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని మొదలు పెట్టారు. గ్రామంలోని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి కమలం పువ్వుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి 3లక్షల మేజార్టీతో పార్లమెంట్‌లో అడుగుపెట్టబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. అటు నరేంద్రమోడీ ఇటు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఇద్దరు ప్రజానాయకులే అని, స్వార్థంతో అవినీతిరహిత పాలన అందిస్తారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను చేవెళ్లలో విజయవంతంగా అమలు చేయడానికి కొండాను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## కందుకూరు వాసికి అరుదైన గౌరవం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 08): మండలంలోని కందుకూరు గ్రామానికి చెందిన ఆనేగౌని శ్రీనివాస్ గౌడ్‌కు అరుదైన గౌరవం దక్కింది. శ్రీనివాస్‌గౌడ్ ముఖేష్ అంబానీ స్థాపించిన రిలయన్స్ జీయో సంస్థలో గత 20 సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తున్నాడు. ఆయన ప్రతిభను గుర్తించి ముంబైలో ముఖేష్ అంబానీ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుండి బెస్ట్ ఎంప్లాయ్‌గా అవార్డుతో సన్మానించినట్లు శ్రీనివాస్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ప్రతిభ అవార్డు పొందడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్‌పై ఫిర్యాదు



శంకర్ పల్లి మేజర్ న్యూస్ (మే 8) కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ పై బుధవారం రోజున మోకిల పోలీస్ స్టేషన్ లో బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు. ఎస్సై కోటేశ్వరరావుకు ఫిర్యాదును అందించి అద్దంకి దయాకర్ పై కేసు నమోదు చేయాలని కోరారు. రెండు రోజుల క్రితం కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ శ్రీరాముడు, సీతామాత పైన అనుచిత వ్యాఖ్యలు చేసి, హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ పై చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు వెంకటేశం, హరినాథ్, రాజా చంద్ర, యాదయ్య, లింగం, కరుణాకర్ చారి, కృష్ణ తదితరులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఎస్సై కోటేశ్వరరావు మాట్లాడుతూ అద్దంకి దయాకర్ పై తమకు ఫిర్యాదు అందిందని, కేసును విచారిస్తామని తెలిపారు.

## కారు దిగి హస్తం గూటికి చేరిన బీఆర్ఎస్ నాయకులు

★కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్, నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 08): కందుకూరు మండంలో కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా చేరికలు జరుగుతున్నాయి. మండలంలోని దావూద్‌గూడ మాజీ సర్పంచ్ విజయరాజు నాయక్, ఉపసర్పంచ్ దన్‌సింగ్, 25 మంది కార్యకర్తలు, సరస్వతిగూడ, జైత్వారం గ్రామాల నుండి 25 బీఆర్ఎస్ కార్యకర్తలు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం ఇంచార్జీ కిచ్నెన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బైరు శ్రీపాల్‌రెడ్డి, ఒర్సు శంకర్, సాయిబాబ, అంజనేయులు, బాల్‌రాజ్, రాజు హీరామన్, ప్రభాకర్, కృష్ణ, యాదగిరి, రవి, హన్మంత్, మోహన్, నవీన్, శివ, మున్య నాయక్‌లు చేరారు. కార్యక్రమంలో ప్రచారకమిటి సభ్యులు సరికొండ మల్లేష్, మాజీ అధ్యక్షుడు సబావత్ కృష్ణనాయక్, రాణప్రతాప్‌రెడ్డి, డిల్లి శ్రీధర్, రామచంద్రారెడ్డి, నర్సింహచారీ, వెంట్రామ్‌రెడ్డి, సులేమాన్ పాండుగౌడ్, లచ్యనాయక్, సత్యానారాయణ, మహేందర్, జగదీష్, వినోద్ చారీ, విఘ్నేశ్వర్‌రెడ్డి, విస్తావత్ శ్రీను , మహేందర్, వెంకట్‌రమణ, సత్తిరెడ్డి, బోజిరెడ్డి, తిరుపతిరెడ్డి, నర్సింహ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఎస్.పి రోడ్‌కు తరలిన ఇర్విన్ బిఆర్ఎస్ నాయకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 08): నాగర్‌కర్నూల్ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ బుధవారం కల్వకుర్తిలో నిర్వహించిన రోడ్‌షోకు మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామం నుండి తాజా మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు, ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ కల్వకుర్తికి తరలివెళ్ళారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామిలను విస్మరించడంతో అన్నివర్గాల ప్రజలు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతిచ్చి భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమన్నారు. రోడ్ షోకు తరలినవారిలో మాజీ వార్డుసభ్యులు కొప్పుల శివరాజ్‌గౌడ్, ఈసం తుప్పలయ్యగౌడ్, పగడాల శ్రీశైలం, బిఆర్ఎస్ నాయకులు పబ్బు యాదయ్యగౌడ్, గుండె ఎల్లయ్యగౌడ్, బెల్లంకొండ రవి, కడారి అల్లాజీయాదవ్, జెల్ల శేఖర్‌గౌడ్, రవి తదితరులు ఉన్నారు.

# రైతు, బీసీల వ్యతిరేకి బీజేపి ప్రభుత్వం

● రైతులకు ఏకకాలంలో రుణ మాఫీ, ఉచిత కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే ● ఆగష్టు 15 లోపు రైతులందరికీ రుణ మాఫీ ● చేవెళ్ల గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం ● డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే డా.రాంమ్మోహన్ రెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి.

పరిగి. మేజర్ న్యూస్ (మే 08). మోదీ పాలనలో రైతుల పరిస్థితి. బీసీల పరిస్థితి. మైనారిటీల పరిస్థితి ఘోరంగా తయారైందని బిజేపీ పార్టీ రైతు, బీసీ,మైనార్టీల వ్యతిరేకమని డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం పరిగి లో ఆయన నివాసంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పది యేండ్ల మోదీ, కేడి పాలనలో తెలంగాణ రాష్టంలో, దేశంలో రైతుల పరిస్థితి దయానీయంగా మారిందని ఆవేదన్ వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మరో సారి దేశంలో మోడీ అధికారంలోకి వస్తె ప్రజాస్వామ్య మనుగడకే ముప్పు వాటిల్లే పరిస్థితి ఉందన్నారు. కావున ఓటర్లు ప్రజలు గమనించి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని సూచించారు. ప్రజాస్వామ్య బద్దంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ఏర్పాటు బీ ఎస్ ఎన్ ఎల్, రైల్వేలు అన్నీ ప్రైవేటు పరం చేసి ఎస్సి , ఎస్టి బీసీ, మైనారిటీ లకు అగ్రవర్ణ పేదలకు ఉద్యోగాలు రాకుండా రిజర్వేషన్ లు తీసివేసి దేశ సంపాదన 50 మంది బీజేపీ పరివారులకు కట్టాబెడుతుందని ఆరోపించారు. మోదీ నాయకత్వంలో పని చేస్తున్న కేంద్రంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం ప్రజలారా మన బతుకు దెరువును చూపెట్టే ప్రభుత్వం కావాలి కానీ సునీతమైన అంశాలను ఆసరా చేసుకొని దేశాన్ని విచ్చిన్నం చేసే బీజేపీ పోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి రావాలంటే అందరు చేతి గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ నుంచి రంజిత్ రెడ్డినీ గెలిపించాలని కోరారు.గతంలో 2004 నుంచి 2014 వరకు యుపీఏ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు దేశ వ్యాప్తంగా రైతు రుణాల మాపి చేసిందని, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం, సమాచార హక్కు చట్టం, లక్షల ఎకరాల భూముల పంపిణి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపట్టిందని మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2లక్ష ల రైతు రుణాల మాపి చేయబోతున్నామని పేర్కొన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వికారాబాద్ జిల్లా రూపు రేఖలు మారుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. కొడంగల్ లో మెడికల్ కాలేజ్ ఇంజనీరింగ్ కాలేజ్ రావడం అదేవిధంగా వికారాబాద్ మీదుగా పరిగి దోమ దాదాపూర్ కోస్గి మొత్తం నారాయణపేట రైల్వే లైన్ నిర్మాణం కోసం 18 కోట్లతో రిసర్వ్ కూడా కొనసాగుతుందని వివరించారు. అదేవిధంగా జిల్లాలో 2500 కోట్లతో నేవీ రాడర్ పనులు కూడా త్వరలో ప్రారంభం కానునట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ చేస్తారని పేర్కొన్నారు. గతంలో వైయస్సార్ ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనిని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ఇక కాలంలో రైతులకు రుణమాఫీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని ఆయన తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని రంజిత్ రెడ్డి నీ భారీ మెజారిటీతో గెలుపొందుతారని పేర్కొన్నారు. గత పదేళ్లుగా బిజేపీ, బీ ఆర్ఎస్ బీసీలను మోసం చేశారు..... బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ ప్రసాద్... గత పది ఏళ్లుగా బిజెపి బీఆర్ఎస్ పార్టీలు బీసీలను మోసం చేశా యని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ ప్రసాద్ అన్నారు. కేవలం బీసీలను ఓటు బ్యాంకుగా చూసుకుని వాడుకుంటున్నారని మండిపడ్డారు. బీ ఆరెస్ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ బీసీ బందు పేరుతో బీసీలను నిలువునా మోసం చేశారని ఆరోపించారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టి శాసన సభలో చట్టబద్ధత కల్పిస్తామని చెప్పడం శుభపరిణామం అన్నారు. దేశంలో కాంగ్రెస్ గాలి వేస్తుందని వచ్చే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని పేర్కొన్నారు. బిజేపీ కేవలం రామాయలం పేరుతో ఓటు రాజకీయం చేస్తోందని అది ఎవ్వరూ కూడా నమ్మరని అన్నారు. రాహుల్ గాంధీ కాబోయే ప్రధాని అని అన్నారు. ఈ ఎన్నికల్లో బిసిలందరూ కాంగ్రెస్ పార్టీ కి మద్దతు పలకాలని కోరారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మే 08)ః బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ పార్టీపై కుట్ర చేస్తున్నాయని తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా తాండూరు మండల పరిధిలోని సిరిగిరి పెట్, కోట బాస్ పల్లి జనుగుర్తి గ్రామాలలో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపి,బీఆర్ఎస్ పార్టీల కుట్రాలను తిప్పి కొట్టాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి గెలుపు కోసం పనిచేసినప్పుడే అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని ఎంపీ రంజిత్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ళతో పెదలకు సొంత ఇంటి కల నెరేరుతుందని అన్నారు. అర్హులైన పేదలందరికి ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. పార్లమెంటు ఎన్నికల అనంతరం రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలు ప్రభుత్వాన్ని కొనసాగించిన ప్రజలకు ఏమి చేసిందని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన టిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు నీళ్లు ఉద్యోగాలు ఇస్తానని ప్రజలను మోసం చేసిందని పేర్కొన్నారు. దేవుని అడ్డుపెట్టుకొని ఓట్లు దన్నుకునేందుకు ప్లాన్ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తాండూరు ఎన్నికల ఇంచార్జ్ డాక్టర్ మహేష్, డాక్టర్ సంపత్ కుమార్, కర్ణం పురుషోత్తం రావు, తాండూర్ మండల పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప, యూత్ నాయకులు పురుషోత్తం రెడ్డి, సిరిగిరి పెట్ వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి, రాసనం మల్ రెడ్డి, కాంగ్రెస్ విభాగ అధ్యక్షులుజగదీష్, కేకే గోపాల్, రఘునందన్ రెడ్డి, బోయిని నర్సింలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పీర్జాదిగూడలో ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం

● ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ జోరు
● నగర కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి



మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 08)ః

పీర్జాదిగూడలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి కి మద్దతుగా పీర్జాదిగూడ 14 వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం బుచ్చి యాదవ్, పీర్జాదిగూడ నగర అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి నుంచి పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగం లక్ష్మణ్,ఎల్లయ్య,, కోటయ్య, సురేందర్, భూక్యా మనిరామ్ నాయక్, జమిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం

● బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన అక్కంపల్లి, జుంటుపల్లి గ్రామలకు చెందిన మాజీ సర్పంచ్‌లు



ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులు

యాలాల మేజర్ న్యూస్ (మే 08)ః మండల పరిధిలోని అక్కంపల్లి, జుంటుపల్లి గ్రామలకు చెందిన మాజీ సర్పంచ్లు తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి అక్కంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీ నారాయణ,జుంటుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గోల నర్సిములు వారి అనుచరులు దాదాపు 500 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో భారీ ఎత్తుని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తం రావు,అక్కంపల్లి ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను ఎస్కేఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

మర్పల్లి,మేజర్న్యూస్(మే08)ఃమర్పల్లి మండల పరిధిలోని చిన్నతండాలో గంసిబాయి (68) మంగళవారం రాత్రి మృతి చెందింది.అదే విధంగా మర్పల్లి మండల కేంద్రంలో చాకలి బిచ్చయ్య,కల్కోడలో బుక్క మొగులన్ సాబ్ అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందాడు.ఆయా గ్రామస్తుల ద్వారా అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కేఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సనగారి కొండల్ రెడ్డి అంత్యక్రియలకు ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున 15 వేలు పంపగా నర్సాపూర్ చిన్నతండాలో మాజీ సర్పంచ్ ధరమ్ సింగ్,కల్కోడలో మాజీ సర్పంచ్ రాచన్న, మర్పల్లి లో స్థానిక నాయకులు గ్రామస్తులతో కలిసి మృతుల ఇంటికి వెళ్లి ఆయా గ్రామాల మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్కేఆర్ పంపిన నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు.

వికారాబాద్,మేజర్న్యూస్(మే08):వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు ఆధ్వర్యంలో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి సమక్షంలో ధారూర్ మండల పరిధిలోని హరిదాసుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ధారూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటయ్య, ఉప సర్పంచ్ భీమయ్య, వార్డు మెంబర్ చంద్రయ్య, నాయకులు ధర్మేందర్, అనిల్, చందు, అరుణ్, అరుణ్ బీఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమేష్, ముఖ్య నాయకులు శివరాజ్, అధికార ప్రతినిధి రాజేందర్, సుదర్శన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వివేకానంద రెడ్డి, భుజంగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ రైతులను మోసం చేస్తుంది

● తడిసిన వడ్లను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదే ● ఎమ్మెస్పీ కంటే తక్కువ ధరకు ధాన్యం దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ● ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేవు ● రైతు రుణమాఫీ చేయలేదని ఆగ్రహం ● కింటాకు 5 కిలోలు కోత ● ఎకరానికి 500 బోనస్ లేదు ● సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు





ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 08): మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం మాదారం, ఎదులబాద్ గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ధాన్యం బస్తాలు తడిసినా విషయాన్ని తెలుసుకుని రైతులను రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు,ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. రైతులతో కలిసి ఎక్కడ ఎక్కడ నష్టం జరిగిందో దగ్గరుండి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రైతులు నెల రోజులుగా వడ్లను ఎండబెట్టి ఎప్పుడు కొంటారని ఎదురు చూస్తున్నారని, గత వారం రోజుల క్రితం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారులు రైతులను పట్టించుకోవడంలేదని,1600 రూపాయలకు ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందని రైతు బాధపడుతున్నారని దీనికి అంతా కారణం వ్యవసాయ అధికారులు కొనుగోలు కేంద్రం వాళ్ళు ఇక్కడికి వచ్చి రైతుల గోడు వినాల్సిన అవసరం ఉందని బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలకు రైతులంటే గౌరవం లేదని తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు మొదటి స్థానంలోకి వెళ్తుందని వాపోయారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం మా వంతు సహాయ సహకారాలు రైతుకు ఎప్పుడు ఉంటాయని రైతును బాధపెట్టిన ప్రభుత్వం మనుగడ లేకుండా పోయాయని, సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని తెలియజేశారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై నిరసన ఉధృతం చేస్తామని, ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# పార్లమెంట్ ఎన్నికలలో... ఈటెల గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే 08) : పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడడంతో బిజెపి శ్రేణులు ఇంటిటి ప్రచారం ఉధృతం చేశారు. బుధవారం ఉమ్మడి షామిర్ పేట మండలంలోని వివిధ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ... మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. మూడోసారి మోడీని ప్రధాని చేయాలంటే ప్రజలు బిజెపి కే ఓటయ్యాలని కోరారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో బీజేపీ గాలి వీస్తోందని, ప్రజలంతా బీజేపీకి పట్టం కట్టెందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మినీ ఇండియాగా పిలవబడే అతి పెద్దదైన మల్కాజిగిరి పార్లమెంట్ బరి నుంచి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలంతా ముందుకొస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుదర్శన్, రమేష్ యాదవ్, పవన్ గౌడ్, శివ, కుమార్, రాజు, రాములు, విష్ణు, చందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గల్లంతయిన ఇంజనీరింగ్ విద్యార్థి శవం లభ్యం

ఘట్ కేసర్ రూరల్ మేజర్ న్యూస్(మే 08) : క్రషర్ గుంతలో పడి గల్లంతైన ఇంజనీరింగ్ విద్యార్థి యశ్వంత్ డెడ్ బాడీ బుధవారం సాయంత్రం లభ్యమైంది. పోచారం ఐటీసీ ఇన్ స్పెక్టర్ రాజు వర్మ తెలిపిన ప్రకారం... పోచారం ఐటీసీ పోలీసు స్టేషన్ పరిధి సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ లో ఇంజనీరింగ్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న గణపవరపు యశ్వంత్ (19) మంగళవారం సాయంత్రం అన్నోజిగూడ లోని క్రషర్ గుంతలో పడి గల్లంతైన విషయం తెలిసిందే. పోచారం ఐటీసీ సబ్ ఇన్ స్పెక్టర్ నాగార్జున రెడ్డి అధ్వర్యంలో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీం విస్తృతంగా గాలించి బుధవారం రాత్రి వెలికి తీశారు. డెడ్ బాడీ ని పోస్టుమార్టం నిమిత్తం గాంధి హాస్పిటల్ కు తరలించి కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

**సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ముందు దర్నా**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరుకు చెందిన మృతుడు యశ్వంత్ తల్లిదండ్రులు గోపాల స్వామి, సునిత లతో పాటు కుటుంబ సభ్యులు స్థానిక సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ముందు దర్నాకు దిగారు. కళాశాలకు చెందిన విద్యార్థి నీట మునిగి మృతి చెందితే కనీస స్పందన లేకుండా తమకేమి పట్టనట్లు యజమాన్యం ప్రవర్తిస్తుందని ఆరోపిస్తు బుధవారం మద్యాహ్నం దర్నాకు దిగారు. విద్యార్థి మృతికి కాలేజ్ యజమాన్యమే బాధ్యత వహించాలని, మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాలేజ్ విద్యార్థుల పట్ల కనీస బాధ్యత లేకుండా వ్యవహారిస్తున్న యజమాన్యంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాగ దర్నా చేస్తున్న మృతుని బంధువులను బెదిరించి అక్కడి నుండి పంపించటంతో పాటు దర్నా జరుగుతున్నప్పుడు తీసిన ఫోటోలను డిలీట్ చేసినట్లు ఆరోపించారు.



# రైతులకు అండగా ఉంటాం..

● పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య ● సీఈఓ బక్కరెడ్డి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న పిఎసిఎస్ చైర్మన్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 08)ః అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, సీఈఓ బక్కరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అకాల వర్షానికి రైతులు ఎవరు కూడా అధైర్య పడద్దని చెప్పారు. రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపడుతామని చెప్పారు.

## నేడు బిజెపిలోకి తిరిగి సోమసాని రమేష్ పెరిక

● మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ● సమక్షంలో కాషాయ కండువా కప్పుకోనున్న రమేష్



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 08): మేడ్చల్ జిల్లా బిజెపి మాజీ కార్యవర్గ సభ్యులు, మాజీ వార్డు సభ్యుడు, పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు సోమసాని రమేష్ పెరిక తిరిగి బిజెపిలో చేరనున్నారు.నేడు ఘట్కేసర్‌కు ఎన్నికల ప్రచారంలో భాగంగా విచ్చేస్తున్న ఈటెల రాజేందర్ సమక్షంలో రమేష్ పెరిక కాషాయ కండువా కప్పుకోనున్నారు. బిజెపి బలోపేతానికి తన వంతు కృషి చేసిన రమేష్ పెరిక పలు కారణాలతో బిజెపిని వీడగా తిరిగి బిజెపిలోకి చేరుతుండడం పట్ల ఆ పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## హిందువులను, హిందూ దేవి, దేవతలను అవమానించిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి

● విశ్వహిందూ పరిషత్ ఉప్పల్ జిల్లా ఉపాధ్యక్షుడు, ఘట్కేసర్ బజరంగ్దళ్ వ్యవస్థాపకుడు పసులాది చంద్రశేఖర్ ముదిరాజ్ ● ఘట్కేసర్‌లో సీఎం రేవంత్ రెడ్డి, నాయకులు అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మ దహనం



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 08):హిందువులను హిందూ దేవి, దేవతలను అవమానించి, కించపరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని, అద్దంకి దయాకర్ క్షమాపణ చెప్పాలని విశ్వహిందూ పరిషత్ ఉప్పల్ జిల్లా ఉపాధ్యక్షుడు, ఘట్కేసర్ బజరంగ్దళ్ వ్యవస్థాపకుడు పసులాది చంద్రశేఖర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్ హిందువులను హిందూ దేవుళ్లను అవమానపరిచే విధంగా చేస్తున్న వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ విశ్వహిందూ పరిషత్-తెలంగాణ, బజరంగ్దళ్ పిలుపుతో ఘట్కేసర్ పట్టణంలో చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బజరంగ్దళ్ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి, అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ హామీలను అమలు చేయకుండా చెప్పుకునేందుకు చేసిందేమీ లేక ఓట్ల కోసం హిందువులను, హిందూ దేవి, దేవతలను అవమానపరచడం తగదని, మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాగరాజ్, అరవింద్, నరసింహారెడ్డి, సదానందం, ఉదయ్, రిషి, గణేష్ గౌడ్, కృష్ణ యాదవ్, గణేష్ యాదవ్, చందు గౌడ్, వేణు, శ్రావణ్, సంతోష్, శశి, సన్నీ, ప్రవీణ్, మనోజ్ కుమార్, అభినవ్, ఓంకార్, రామ్, నరేందర్, రజినేష్ తదితరులు పాల్గొన్నారు.





ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 08):

ఘట్కేసర్ మున్సిపాలిటీ 9వ వార్డులో మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్ర మానికి ఘట్కేసర్ మాజీ ఎంపీపీ, మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటికెళ్లి ఓటర్లను కలసి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

**- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి - బీసీ బిడ్డను ఆదరించండి**

**- చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ - కందుకూర్ కార్నర్ మీటింగుకు తరలివచ్చిన ప్రజా**



కంకందుకూరు, మేజర్ న్యూస్ (మే 08): అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. చేవెళ్లే పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కందుకూరు మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ... కేసీఆర్ కందుకూరుకు ప్రాంతంలో మంజూరైన ఫార్మాసిటీ, మెడికల్ కాలేజ్ ని రద్దు చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన శాస్త్ర చెప్పే విధంగా ప్రజలు బీఆర్ఎస్ ఓటు వేసి గెలిపించాలన్నారు. అమలుకు హామీ కానీ వారంటీ లేని గ్యారెంటీలతో ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలే వారికి బుద్ధి చెప్తారని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ పార్లమెంటుకు పంపించాలని కోరారు. ★బీసీ బిడ్డను ఆదరించండి చేవెళ్ల పార్లమెంటు పరిధిలో అత్యధికంగా ఉన్న బీసీలు మీ అభ్యర్థి బిసి బిడ్డను ఆదరించాలని కాసాని జ్ఞానేశ్వర్ కోరారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు జిల్లా పరిషత్ చైర్మన్, ఎమ్మెల్సీగా సేవలందించానని ప్రజలు ఆదరిస్తే చేవెళ్ల పార్లమెంట్ ప్రజలకు అండగా నిలబడతానని ఈ సందర్భంగా కోరారు.



★తెలంగాణను నాశనం చేస్తున్న కాంగ్రెస్ స్వామి గౌడ్‌కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఇచ్చి తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని మాజీ మండలి చైర్మన్ కనకమామిడి స్వామి గౌడ్ అన్నారు. ఆనాటి అభినవ సర్దార్ వల్లభాయ్ పటేల్ కు ఉన్న ఉక్కు సంకల్పంతో కూడిన కేసీఆర్ పట్టుదలతో తెలంగాణ సాధించుకొని అనేక సంక్షేమ పథకాలతో తెలంగాణ ప్రజలకు చేరువయ్యాడని పేర్కొన్నారు. పదేళ్ల కాలంలో బిజెపి పార్టీ తెలంగాణకు అన్యాయం చేసిందని ఐదు నెలల్లో రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేస్తుందని అన్నారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం పార్లమెంటులో పోరాటానికి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చిలకమర్రి నరసింహ, మండల అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, సురసాని సురేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్, అనేగొని ఆంజనేయులు గౌడ్, లక్ష్మీనరసింహారెడ్డి, కాకి దశరథ, మేఘనాథ్ రెడ్డి, వడ్డేపల్లి రేవంత్ రెడ్డి, వరికుప్పల గోవర్ధన్, రామకృష్ణారెడ్డి శేఖర్ గుప్తా, ఎంపీటీసీలు రాజశేఖర్ రెడ్డి, సురేష్ , ఇందిరా దేవేందర్, ఆనంద్,సాద పాండు రంగారెడ్డి, సామ ప్రకాష్ రెడ్డి తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్ రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు,మహిళలుతదితరులు పాల్గొన్నారు.

# పంటనష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మే 08): అకాలంగా భారీ ఈదురు గాలులతో కూడిన వర్షానికి పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం గ్రామంలో అకాల వర్షానికి నేలరాలిన మామిడితోటను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే చాలా చోట్ల వరికోసి పొలాల్లోనే ఆరబెట్టారని, అకాల వర్షంతో ధాన్యం తడిసిపోయిందన్నారు. పంటనష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. పంట నష్ట వివరాలను త్వరలోనే అధికారులు సేకరిస్తారని, నివేధికలను ప్రభుత్వానికి అందజేసి ఆర్థిక సహాయం అందేలా చూస్తానన్నారు.

## మత విద్వేషాలు అభివృద్ధికి విఘాతం

**- కేంద్ర సంక్షేమ పథకాలు ప్రకటనకే పరిమితం - విద్య, వైద్యం, ఉపాధి కల్పనలో కేంద్రం విఫలం -నల్ల చట్టాలతో వ్యవసాయ రంగం నిర్వీర్యం -దేశ సంపద కార్పొరేట్ సంస్థలకు ధారా దత్తం -విశ్రాంత ఐఏఎస్ అకునూరి మురళి**



ఆమనగల్లు, మేజర్ న్యూస్ ( మే 8) పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ బిజెపి పాలనలో రాష్ట్రం, కేంద్రం లో అభివృఎద్ధి నిర్వీర్యమైందని అభివృఎద్ధి నిరోధక ఆ పార్టీలను ఎంపీ ఎన్నికల్లో ఓడించాలని విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి కోరారు. బుధవారం రాత్ర ఆమనగల్లు లో జాగో తెలంగాణ యాత్రలో భాగంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం మతవిద్వేషాలను రెచ్చగొట్టుతుందని, అది అభివృఎద్ధికి విగాథం కలుగుతుందని చెప్పారు. దీంతో ముస్లింలు అశాంతితో జీవిస్తున్నారని, సంక్షేమ పథకాలు ప్రకటనలకే పరిమితమయ్యాయని ఆయన దుయ్యబట్టారు. బిజెపి పాలనలో విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయ రంగాలను నిర్వీర్యం చేశారని, నల్ల చట్టాల పేరుతో రైతులను మోసం చేసి దేశ సంపదలు కార్పొరేట్ సంస్థలకు ధారధత్తం చేశారని విమర్శించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని కేంద్రం ఒకరికి ఉద్యోగం ఇవ్వలేదని, పేదలకు ఇండ్ల నిర్మాణం కలగానే మిగిలిందన్నారు. కుల గణనకు అన్ని పార్టీలు మద్దతిచ్చిన బిజెపి ప్రభుత్వం కోర్టులో అడ్డుకుందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృఎద్ధి ఏమీ లేదని, నాగర్ కర్నూల్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజ్యాంగ విగాతకుడని ఎందరో అంబేద్కరిస్టు లను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎంపీ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించి అభివృఎద్ధి కాంక్షించే వారికి ఓటు వేయాలని మురళి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి పార్టీ అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



శంకర్పల్లి మేజర్ న్యూస్( మే 8) బిజెపి పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి పార్టీ పరిశీలకులు జంగారెడ్డి, మున్సిపల్ పార్టీ ఇన్చార్జి వాసుదేవ్ అన్నారు. బుధవారం రోజున మున్సిపల్ పరిధిలోని 12, 13 వ వార్డులో ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఓటర్ ని కలిసి ప్రధానమంత్రి మోడీ చేసిన అభివృఎద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వివరించారు. గత పది సంవత్సరాలుగా భారతదేశాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృఎద్ధి పథంలో నడిపిస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఇవాళ పార్లమెంటు స్థానాన్ని బిజెపి పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు. గత 60 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దేశం భ్రష్టు పట్టిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు అనేది ప్రతి పౌరుడుకి వజ్రాయుధం

**మున్సిపల్ కమీషనర్ బి. సత్యనారాయణ రెడ్డి**



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మే08) : ప్రజాస్వామ్యంలో మంచి నాయకులను ఎన్నుకోవడంలో ఓటుఅనేది వజ్రాయుధమని,ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించుకోవాలని తుర్కయంజాల్ మున్సిపల్ కమీషనర్ బి. సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మున్సిపాలిటీ పరిధి, ఇంజాపూర్ 14వ వార్డులోని పల్ కాలనీలలో సిబ్బందితో కలిసి ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్ లు పంపిణి చేశారు.ఓటు హక్కు విలువను తెలియజేసే అవగాహన స్టిక్కర్స్ ను అతికించారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ కృఎష్ణవేణి,శ్రీనివాస్, భార్గవ్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



శంకర్ పల్లి మేజర్ న్యూస్( మే 8)చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ తెలిపారు. శంకర్ పల్లి మున్సిపల్ లోని సింగాపురంలో బుధవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేయనుందని ధీమా వ్యక్తం చేశారు. అత్యంత భారీ మెజారిటీతో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యత ను ప్రతి కాంగ్రెస్ అభిమాని కార్యకర్త తీసుకోవాలని పిలుపు నిచ్చారు. గత పదేళ్లుగా ప్రజలను దోచుకున్న దుష్ట బీజేపీ పాలనను గద్దె దించి ప్రజా శ్రేయస్సు కోరే కాంగ్రెస్కు ప్రజలు అధికారం కట్ట బెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. డెబ్బై ఏళ్ల లో కాంగ్రెస్ చేసిన అభివృఎద్ధి సంక్షేమాన్ని నాశనం చేసిన బీజేపీ దుష్ట పాలనను అంతం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమ్య శ్రీ రెడ్డి , కావ్య హరీందర్ గౌడ్ , అమృఎత, ప్రవీణ్ , ఎజాస్ , శ్రీనాథ్ గౌడ్ , శ్రీనివాస్ రెడ్డి , శ్రీధర్ గౌడ్, చంద్రమౌళి, వెంకట రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

శంకర్ పల్లి మేజర్ న్యూస్ (మే 8)చేవెళ్ల బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి అన్నారు. శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని పత్తేపురం, బుల్కాపూర్ లలో బుధవారం చేవెళ్ల బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృఎత్వంలోనే పేదల అభివృఎద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు . ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటినప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. చదువుకున్న ఆడపిల్లలకు స్కూటీలు, ఆడపిల్లలకు రూ.2500 లు, ఉచిత కరెంటు హామీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాపారావు, కౌన్సిలర్ గోపాల్, మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి , మన్నె శ్రీకాంత్. బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, నాయకులు ఇంద్రసేనారెడ్డి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ గెలుపుతోనే అభివృద్ధి సాకరమవుతుంది : కందాడ లక్ష్మా రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మే 08): పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు,రాగన్నగూడ మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మా రెడ్డి పేర్కొన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బుధవారం తుర్కయంజాలు మున్సిపాలిటీ పరిధిలోని నీలం సంజీవ రెడ్డి నగర్ కాలనీలో కందాడ లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతూ పూర్తి మద్దతు తెలుపుతున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో తమ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అబద్దపు వాగ్దానాలను చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. అమలు కానీ ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు.భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని, బీఆర్ఎస్ గెలువుతోనే అభివృఎద్ధి సాకరమవుతుందని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు అధ్యక్షుడు వట్నాలా ధనంజయ్ గౌడ్, శ్యామల సురేష్, చెవుల వంశీ, రమేష్, ఆల్దాస్ యాదగిరి, మల్లేష్ గౌడ్, పెద్ధింటి సురేష్, వెంకటేష్ యాదవ్,ఆదిమూలం వెంకట్ చారి, ప్రణయ్, శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.